




# నేటిధాత్రి®

నిష్పక్షపాత వార్తల నిజరూపం

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 10-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 292 రూ॥ 6.00


## తరాలు తిన్నా తరగని సంపాదనలో తహసీల్దార్లు? ఎపిసోడ్-1




# చట్టాలకు తూట్లు..

# తహసీల్దార్ల సంపాదన కోట్లు!?

## ఫామ్ ల్యాండ్ పేరిట అక్రమ రిజిస్ట్రేషన్లు?

- విచ్చలవిడిగా నిబంధనలు పాతర పెడుతున్నారు?
- రెవెన్యూ వ్యవస్థను కొందరు తహసీల్దార్లు భ్రష్టు పట్టిస్తున్నారు?
- ప్రభుత్వ ఆదేశాలు, రెవెన్యూ చట్టాలను తుంగలో తొక్కుతున్నారు?
- 20 గుంటలు ఉంటే తప్ప ఫామ్ ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయొద్దు?
- గుంట,రెండు గుంటలకు కూడా కొందరు తహసీల్దార్లు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

12 లో

## తహసీల్దార్ల అవినీతి బాగోతాలపై మీ “నేటిధాత్రి”లో వరుస కథనాలు!


## ఫామ్ ల్యాండ్ రిజిస్ట్రేషన్‌లలో ఆ తహసీల్దార్ అవినీతి కిరణాలు?

ఎపిసోడ్-2

- ఓ వైపు ప్రభుత్వం ప్రజలను చైతన్యం చేస్తుంటే, తహసీల్దార్లు తప్పుడు రిజిస్ట్రేషన్లు చేస్తూనే వున్నారు?
- పంచాయతీ రాజ్ 2018 చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు?
- హైడ్రా కమిషనర్ ఆదేశాలను అసలే లెక్క చేయడం లేదు?
- గుంట, రెండు గుంటలకు కూడా రైతు భరోసా, రైతు భీమా వస్తుందని రియల్ వ్యాపారాలు ప్రచారం చేస్తున్నారు?
- ఇలాంటి ఫామ్ ల్యాండ్స్ కొనుగోలు చేయొద్దని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెబుతూనే వున్నారు?

- రియల్ వ్యాపారుల కొమ్ము కాసున్నారు?
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.
- చట్టాలను యదేచ్ఛగా ఉల్లంగిస్తున్నారు?
- ప్రజలను మోసం చేస్తున్న రియల్ వ్యాపారుల కొమ్ము కాస్తున్నారు?
- తహసీల్దార్ల అండ చూసుకొని రియల్ వ్యాపారులు రెచ్చిపోతున్నారు?
- భూములకు రక్షణగా నిలవాల్సిన తహసీల్దార్లే రియల్ వ్యాపారులతో చేతులు కలుపుతున్నారు?
- అమాయక ప్రజలకు ఫామ్ ల్యాండ్ పేరుతో భూములు అంట గడుతున్నారు?
- ఈ అక్రమ ప్రచారాలు తెలిసినా తహసీల్దార్లు నిమ్మకు నీరెత్తినట్లు వుంటున్నారు?
- ఇలాంటి రియల్ వ్యాపారాల మీద చర్యలు తీసుకోవాల్సిన తహసీల్దార్లే చోద్యం చూస్తున్నారు?
- తహసీల్దార్ల కనుసన్నల్లోనే రియల్ వ్యాపారులు రెచ్చిపోతున్నారు?
- తహసీల్దార్లు చేయాల్సింది చేస్తూనే వున్నారు?
- ఫామ్ ల్యాండ్‌ల పై రంగనాథ్ ఎంత చెబుతున్నా ప్రజలు మోసపోతూనే వున్నారు?
- ఇలాంటి రిజిస్ట్రేషన్ల వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పిసరంత?

- తహసీల్దార్ల జేబుల్లోకి వెళ్ళేది గుమ్మడికాయంత?
- అక్రమ రిజిస్ట్రేషన్లతో తహసీల్దార్లు కొందరు కోట్లు సంపాదించుకుంటున్నారు?
- ఏసీబీ అధికారులకు దొరకకుండా కొత్త కొత్త ఉపాయాలతో లంచాలు తీసుకుంటున్నారు?
- శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలు రచిస్తున్నారు?
- ఏసీబీ అధికారులు దాడి ముందే కనిపెడుతున్నారు?
- డబ్బులున్న సూట్ కేసులే రోడ్ల మీదకు విసిరేస్తున్నారు?
- ఎంత తరగని అక్రమ సంపాదన ఉంటే అలా సొమ్ము విసిరేయగలరు?



రీసెంట్లీ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా దొరికాడు. ఏసీబీ అధికారులు ఈయన ఇంటికి వస్తుంటే బంగారము డాక్యుమెంట్స్ నగదు ఒక సూట్ కేస్ లో పెట్టి రోడ్డు మీద పడేశాడు. రోడ్డు మీద పడేసిన సూట్ కేసును పట్టుకొని ఇంటి లోపటికి ఏసీబీ అధికారులు వెళ్లి తనిఖీలు చేస్తే నాలుగు కోట్ల రూపాయల ఆస్తులు దొరికాయి.





# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం






మంగళవారం 10-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 292 రూ॥ 6.00




# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇరవేని రాయమల్లు తన భూమికి సంబంధించి పాత పట్టాదారు పాసుపుస్తకం ఉందని,నూతన పట్టా పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి పట్టణానికి చెందిన దుర్గం మల్లేష్ తనకు సమీకృత కూరగాయల మార్కెట్ లో కేటాయించిన దుకాణాన్ని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని,ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.కన్నెపల్లి మండల కేంద్రానికి చెందిన బోయ పోచం తనకు పూర్వీకుల నుండి వస్తున్న భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని,ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆల్ ఇండియా ఎస్.సి./ఎస్.టి. ఐక్యవేదిక ప్రతినిధి పెరుగు తిరుపతి తన దరఖాస్తులో లక్షెట్టిపేట మండలం ఉత్కూరు చౌరస్తాలో గురువారం జరుగుతున్న వారసంతను వ్యవసాయ మార్కెట్ యార్డు ఏరియాకు మార్చాలని కోరారు.రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధి గుంట నాగరాజు తన దరఖాస్తులో డిఫాల్ట్ మిల్లర్లకు విధించిన 25 శాతం జరిమానా, 12 శాతం వడ్డీ మాఫీ చేసి ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను ఇప్పించాలని కోరారు.వేమనపల్లి మండలం జిల్లెడ గ్రామానికి చెందిన పొలంపల్లి మల్లయ్య,పొలంపల్లి మధునయ్యలు తమకు వారసత్వంగా సంక్రమించిన ఆస్తిని పెద్దమనషుల సమక్షంలో పాలి పంపకం చేసుకున్నామని,తమ వాటాకు వచ్చిన భూమిని







కొందరు ఒప్పందాన్ని ఉల్లంఘించి రిజిస్ట్రేషన్ చేసుకున్న ఘటనపై తగు విచారణ జరిపి,అట్టి రిజిస్ట్రేషన్ ను రద్దు పరచి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి మండలం రంగపేట గ్రామానికి చెందిన దుర్గం సుమన్ తనతోపాటు మరి కొంతమంది రైతులకు షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ నుండి బోర్ పాయింట్ గుర్తించి బోర్ చేయడం జరిగిందని,ఇట్టి బోరులకు విద్యుత్తు లైన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని గ్రామపంచాయతీలలోని సర్పంచ్, ఉపసర్పంచ్,మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీలలోని మేయర్/చైర్ పర్సన్,డిప్యూటీ మేయర్/వైస్ చైర్ పర్సన్ లకు ఈ నెల 12వ తేదీన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖ పరిధిలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల పురోగతి, ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులకు సంబంధించి గ్రామాలు,డివిజన్లు/వార్డుల వారీగా పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

**▶▶సిఎం కప్పు విజేతలకు బహుమతులు.....** సి ఎం. కప్ – 2025 లో భాగంగా గ్రామ,మండల,నియోజకవర్గ, జిల్లా స్థాయిలను పూర్తి చేసుకుని రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీలలో జిల్లా నుంచి పాల్గొని బ్యాడ్మింటన్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను పతకాలు,జ్ఞాపికలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు సత్కారం

**సిరిసిల్లటౌన్, నేటిధాత్రి:** సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు, సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్ ఆధ్వర్యంలో పద్మశాలి కౌన్సిలర్లకు సత్కారం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా దూడం శంకర్ మాట్లాడుతూ... సిరిసిల్ల ప్రజలకు కుల,మత బేధాలు లేకుండా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని. ఎన్నికైన.. వారికి చిరు





సత్కారంతోపాటు ప్రజల సమస్యలను బాగోగులు చూడడానికి ముందు ఉండాలని వారికి తెలిపారు..సిరిసిల్ల పట్టణంలో చైర్మన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ.. ప్రజలకు అనుగుణంగా వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే విధంగా ప్రజలు మమ్ములను గెలిపించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సిరిసిల్ల పట్టణానికి మరియు పట్టణంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేను ముందుంటానని తెలిపారు.సిరిసిల్ల పట్టణ వైస్ చైర్మన్ దార్ల సందీప్ మాట్లాడుతూ.. సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి మరియు సమాజ పురోగతికి తాను కృషి చేస్తానని, ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ముందుండి సహాయం చేస్తానని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో నూతన చైర్మన్గా ఎన్నికైన జిందం కళా చక్రపాణి, వైస్ చైర్మన్ దారుల సందీప్, గుండ్లపల్లి నీరజ వేముల రాములు, బొద్దుల శ్రీనివాస్, మెరుగు పద్మ, తదితర కౌన్సిలర్లకు సత్కారం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ పద్మశాలి ఉపాధ్యక్షులు గాజుల బాలయ్య,ప్రధాన కార్యదర్శి మండల సత్యం,సహాయ కార్యదర్శి కోడం శ్రీనివాస్,సభ్యులు, మోర రవి, జిందం చక్రపాణి, గుండ్లపల్లి పూర్ణచందర్, గుండ్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు, నేటిధాత్రి:** విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ములుగు మండలం ఇంచర్ల గ్రామ శివారులోని ఎర్రి గట్టమ్మ వద్ద గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ు కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వసతి గృహాలలో విద్యార్థుల వసతి గదులను, స్టోర్ రూమ్, కిచెన్ షెడ్, విద్యార్థుల హాజరు పట్టిక పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజన సదుపాయాలు తరగతి గదుల నిర్వహణ ఉపాధ్యాయుల పనితీరు ఏ విధంగా ఉంది అనే అంశాలను స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వసతి గృహంలో ఉండే విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, మెనూ ప్రకారమే భోజనం అందించాలని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ు కళాశాల అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పట్ల సామాజిక అంశాల పట్ల ఆసక్తి కనబరిచే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం జిల్లా కేంద్రం లోని మోడల్ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు ప్లాన్ ప్రకారం జరుగుతున్నాయా లేదా అనే అంశాలు మ్యాప్ ద్వారా పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగంగా పూర్తిచేయాలని సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, వసతి గృహ వార్డెన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

## TSSUS – జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల వేణు....

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** రాష్ట్రంలోని విద్యాశాఖ పరిధిలో గత 19 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో విధులు నిర్వర్తిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల వేణు అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మూడు దశల పోరాటంలో భాగంగా యుటిఎఫ్ (ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం భోజన విరామ సమయంలో మండల కేంద్రంలోని ఎమ్మార్సీ (మండల విద్యా వనరుల కేంద్రం) కార్యాలయం ఆవరణలో సమగ్ర శిక్ష ఉద్యోగులు, యుటిఎఫ్ నాయకులు నల్ల రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వం స్పందించి, సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టి ఎస్ ఎస్ యు ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు మాట్లాడుతూ.. ఉద్యోగులకు చెల్లించవలసిన 29 రోజుల సమ్మె కాలపు వేతనం వెంటనే చెల్లించాలని, క్రమబద్ధీకరించే లోపు పే స్కేలు తో ఆయా పోస్టుల ప్రకారం వేతనం చెల్లించాలని, నగదు రహిత ఆరోగ్య కార్డులు అందించాలని, తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందించకుంటే యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన జిల్లా మరియు డివిజన్ స్థాయి నిరసన ప్రదర్శనలు, 20వ తేదిన చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు బట్టల సదయ్య, ఆరెల్లి చంద్రమౌళి, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు





# ఉద్యమకారులను గుర్తించాలి



**యాదాద్రి, నేటిధాత్రి:** ఈరోజు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలోయాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గారికి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకాలను గుర్తించాలని మలిదశ ఉద్యమకారులు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సంగిశెట్టి క్రిస్టఫర్ సంగిశెట్టి జనార్ధన్ గడ్డమీది పరశురాములు కొత్తకొండ నరేందర్ మందడి రవీందర్ రెడ్డి చిందం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి ప్రధాన కార్యదర్శి యంసాని సంతోష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఫాల్ట్ మిల్లర్లకు విధించిన 25% పెనాల్టీ 12 % వడ్డీని మాఫీ చేసి 4 వాయిదాలలో బియ్యం పెట్టి సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ బాకీ తీర్చుటకు అవకాశం మిల్లర్లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు ఇప్పించాలి డిఫాల్ట్ రైస్ మిల్లర్లు ఆత్మహత్యలకు పాల్పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి. తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వానికి వారధిగా ఉండే రైస్ మిల్లు వ్యవస్థ ప్రభుత్వంలో భాగస్వామిగా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నడిచే రైస్ మిల్ ఇండస్ట్రీ గత కొన్ని సంవత్సరాలుగా నష్టాల ఊబిలో నడుస్తున్నది.రాష్ట్రంలో ఇప్పటికే 1/3 రైస్ మిల్లులు డిఫాల్టర్లుగా ఉన్న రైస్ మిల్లులు ఉన్నాయి ఈనెల 6న కరీంనగర్ జిల్లాలో ఒక డిఫాల్ట్ రైస్ మిల్ తణుకు స్వప్న ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోయినది అదే దిశలో మిగతా డిఫాల్ట్ మిల్లర్ల పరిస్థితి ఉన్నది. అలాగే మిగతా మిల్లులు కూడా నష్టాల బాటలోనే కొనసాగుతున్నాయి, దీనికి అనేక కారణాలు ఉన్నాయి. దాదాపు ఈ మిల్లులకు 2019-20 కరోన సమయంలో 2 నుండి 3 రెట్లు అధికంగా కేటాయింపులు చేసినారు. హమాలి గోదాంల కొరత వలన చాలా మిల్లులు సరిఅయిన సమయంలో సిఎంఆర్ అందించలేదు 2019-20 లో ధాన్యం మద్దతు ధర 1835/- రూపాయలు ఉండగా ప్రస్తుత 2025-26 లో మద్దతు ధర 2389/-రూ,గా ఉంది. డిఫాల్ట్ మిల్లర్లు ప్రభుత్వానికి బియ్యం అందించాలంటే దాదాపు 2,40,000 అధనంగా ఖర్చు చేయవలసి ఉంది ఈ ఖర్చు 30% పెనాల్టి కి ఉన్నాయి అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర



## మూడుచింతలపల్లి లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మేడ్చల్, నేటిధాత్రి:** సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర పోషిస్తున్నారని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మూడుచింతలపల్లి చైర్మన్ జాము రవి అన్నారు. కౌన్సిలర్ ర్యాకల నీరజ్ గౌడ్ అధ్యక్షతన మూడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళ కౌన్సిలర్లను, మహిళ అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని కుటుంబం నుంచి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళల సేవలను గౌరవిస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పవన్ కుమార్, కౌన్సిలర్లు దోసకాయల లత, పెద్దిరెడ్డి శ్రీలత, రాజీగాళ్ల లత, మేడబోయిన మౌనిక, చిన్న లచ్చ సరిత, కొంపల్లి మాధవి, జంగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్, మేనేజర్ ఉష, ఆర్వో హర్షద్, ఆర్ ఐ లు రాజేశ్వర్ రెడ్డి, గౌతమి, సనిటేషన్ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్, డి ఈ స్ఫూర్తి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కురుమూర్తి దేవస్థానం బోర్డు సభ్యులు బాదం ను సన్మానం చేసిన సగర సంగం యువకులు





**వనపర్తి, నేటిదాత్రి:**వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలో కురుమూర్తి దేవస్థానం బోర్డ్ సభ్యులు బాదం వెంకటేష్ ను కొత్తకోట సగర సంఘం యువకులు శాలులుతో ఘనంగా సన్మానం చేశారు

# శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం



**యాదాద్రి, నేటిధాత్రి:** సోమవారం బొమ్మలరామారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన, ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్ గారు ,శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గారు జెడ్పీ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి గారు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి గారు మరియు మండల నాయకులు పాల్గొన్నారు....

# డాక్టర్ అగర్వాల్ ఆస్పత్రి పై ఏపీ మెడికల్ కౌన్సిల్ కి ఫిర్యాదు..

**తిరుపతి, నేటిధాత్రి:** తిరుపతికి చెందిన డాక్టర్ అగర్వాల్స్ ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా తన కన్ను పోగొట్టుకోవలసి వచ్చిందని, దీనిపై సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని తనకు న్యాయం చేయాలని కోరుతూ తిరుపతికి చెందిన గిరీష్ అనే యువ ఇంజనీర్ ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావుకు ఫిర్యాదు చేశారు. సోమవారం నాటి ఉదయం ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ దగ్గుమాటి శ్రీహరి రావును బాధితుడు గిరీష్ ఆయన తండ్రి రవిచంద్ర, సిపిఎం నేతలు టి. సుబ్రహ్మణ్యం, ఎం. గంగులప్ప తదితరులు కలిసి గిరీష్ కు జరిగిన అన్యాయం గురించి వివరించారు. బాగున్న తన కళ్ళకు స్వల్ప లోపాలను సరి చేసుకోవడానికి తన మిత్రుల సలహాతో డాక్టర్ అగర్వాల్స్ ఆసుపత్రికి వెళ్లి ఆపరేషన్ చేయించుకోవడం జరిగిందని, ఆపరేషన్ చేసుకున్న తరువాత ఒక కన్ను పూర్తిగా కనపడటం లేదని... మరో కంటి చూపు గణనీయంగా తగ్గిందని బాధితుడు గిరీష్ దగ్గుమాటి శ్రీహరి రావుకు వివరించారు. ఈ కారణంగా ఉద్యోగంకు దూరమై ఇంటిపట్టున ఉండాల్సి వస్తున్నదని, తనకు జరిగిన అన్యాయం గురించి ఎన్నిమార్లు ఆసుపత్రి యాజమాన్యానికి విన్నవించినా, బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించి తనపై దౌర్జన్యానికి పాల్పడ్డారని వివరించారు.జరిగిన ఘటనపై వైద్య నిపుణులతో విచారణ జరిపిస్తామని, తప్పులు జరిగి ఉంటే చర్యలు తీసుకుంటామని బాధితుడికి న్యాయంకై మెడికల్ కౌన్సిల్ తరపున తగిన విధంగా వ్యవహరిస్తామని శ్రీహరి రావు హామీనిచ్చారు..



# అశ్రునయనాల మధ్య పోలేపాక వారి పితృదేవుడికి నివాళులు

**▶▶బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడి తండ్రి దశదిన కర్మలో ఘన నివాళులర్పించిన చిలువేరు సమ్మయ్య గౌడ్.. ▶▶ఆదర్శప్రాయుడైన తండ్రిని కోల్పోవడం పూడ్చలేని లోటు – పలువురు ప్రముఖుల ఆవేదన**

**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మి సాయి గార్డెన్స్లో సోమవారం నిర్వహించిన పోలేపాక శంకర్ (పి.హెచ్.సి రాష్ట్ర కార్యదర్శి) పోలేపాక నాగరాజు (బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు) ల పితృదేవుడి 10వ రోజు కార్యక్రమం బంధు బలగం, ఆత్మీయుల సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, దివంగత ఆత్మకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. తండ్రి కోల్పోవడం అనేది ఏ బిడ్డకైనా తీరని వేదన. సమాజం పట్ల బాధ్యత కలిగిన బిడ్డలను తీర్చిదిద్దిన ఆయన జీవితం ఎంతో ధన్యం. తన క్రమశిక్షణతో,





విలువలతో కుటుంబాన్ని ఉన్నత స్థితికి చేర్చిన ఆయన స్మృతి చిరకాలం నిలిచిపోతుంది" అని కొనియాడారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న పోలేపాక కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ప్రసాదించారు..ఈ నివాళి కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సర్పంచ్ రాంచందర్, మాజీ ఎంపీటీసీ బాలు నాయక్, మాజీ సర్పంచ్ ఐతే సారయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, కొలిపాక వెంకన్న, ఎల్ఐసీ ఆనంద్, ముఖేష్, రవి నాయక్,ఇస్లావత్ చందు తదితరులు హాజరై మృతుని చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు

కలెక్టర్ గరిమ అగ్రవాల్....ప్రజావాణికి 179 దరఖాస్తుల రాక



**సిరిసిల్ల,నేటిధాత్రి:**ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 179 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.హౌరెవెన్యూ శాఖకు 53,హౌగృహ నిర్మాణ శాఖకు 29,హౌడీఆర్డీఓహౌ□హౌ20,హౌసంక్షేమ శాఖకుహౌ□హౌ14,హౌజిల్లా పంచాయతీ కార్యాలయం,హౌఎండీ సెన్ □ 12, ఉపాధి కల్పన శాఖ,హౌవైద్య శాఖ, ఈఈ పీఆర్ కు చొప్పున □ 04, పౌర సరఫరాల శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు మూడు చొప్పున - 03, విద్యా శాఖ, ఈఈ ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, మిషన్ భగీరథకు రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ఎక్సైజు శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, డీపీఆర్ఓ, పశు సంవర్ధక శాఖ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి.హౌప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి తదితరులు పాల్గొన్నారు.హౌ



# అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సంఘటిత పోరాటాలకు సంకేతశీ




**కారేపల్లి, నేటిధాత్రి:**అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మాణిక్యరశీలో శ్రామిక మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు సిఐటియు నాయకురాలు మేకల స్వరూప రాణి మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం అనేది కార్మిక మహిళల శ్రమజీవుల హక్కులకై చరిత్రలో పోరాట దినమని అన్నారు. మహిళలపై జరుగుతున్న శ్రమ దోపిడికి వ్యతిరేకంగా,విద్యా ఉద్యోగం ఉపాధి రాజకీయ రంగాల్లో సమాన హక్కుల కోసం,వీధుల్లోకి వచ్చి పోరాడిన మహిళల త్యాగాలను స్మరించుకునే రోజు ఇదని తెలిపారు.ప్రస్తుతం దేశంలో ఫాసిస్టు ధోరణులు పెరుగుతున్న నేపథ్యంలో మనువాదానికి వ్యతిరేకంగా మహిళా ఉద్యమాల లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. శ్రమకు తగిన ఫలితం సాధనకై మహిళ చట్టాల రక్షణకై శ్రామిక మహిళలు నడుం బిగించాలన్నారు.గ్రామీణ పేద మహిళల జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తూ మహిళల జీవనాధారాన్ని దెబ్బతీస్తోందని శ్రామిక ప్రజలు పట్టణ ప్రాంతానికి వలసలు వెళ్లే పరిస్థితి కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని విమర్శించారు.దేశవ్యాప్తంగా జరిగిన కార్మిక రైతు వ్యవసాయ కూలీల ప్రజా ఉద్యమాల్లో మహిళలు కీలక పాత్ర పోషించారని,అదే స్ఫూర్తితో మహిళా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై మహిళలు పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రేపాకుల వీరభద్రం పోతర్ల నాగేశ్వరరావు వల్లపు మల్లయ్య దేగటి గడ్డ బోయిన సుభద్ర అజ్మీర జ్యోతి ఉష సునీత రుక్మసుగుణమ్మ రమ్యా సక్కుబాయి సాయమ్మ పుల మ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలకు పాల్పడితే కుటుంబాలు విచ్ఛిన్నం

శాంతి మార్గంతోనే కుటుంబాల అభివృద్ధి...జిల్లా న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ సంస్థ చైర్ పర్సన్ వీ.బి నిర్మల గీతాంబ

నర్సంపేట మహిళా కారాగారంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు




**నర్సంపేట,నేటిధాత్రి:**మహిళలు క్షణికావేశంతో నేరాలకు పాల్పడడం వలన వారి వారి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని వరంగల్ జిల్లా న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ సంస్థ చైర్ పర్సన్ వీ.బి నిర్మల గీతాంబ తెలిపారు. నర్సంపేట పట్టణంలోని మహిళ ప్రత్యేక కారాగారంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నర్సంపేట మహిళా ప్రత్యేక కారాగారం సూపరింటెండెంట్ స్రవంతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ సంస్థ చైర్ పర్సన్ వీ.బి నిర్మల గీతాంబ మాట్లాడుతూ వివిధ కారణాల వలన క్షణికావేశంతో మహిళలు నేరాలకు పాల్పడుతుండడం వలన కుటుంబాలు రోడ్డునపడ్డ సందర్భాలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. తెలిసి తెలియక కేసులపాలై జైలు జీవితం అనుభవిస్తున్న ఖైదీలు పరివర్తన చెంది మంచి జీవితాలను గడపాలని ఆకాంక్షించారు. సమస్యలు వచ్చినప్పుడు శాంతి మార్గంతోనే పరిష్కరించుకోవడం వలన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం మహిళా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార ట్రిబ్యునల్ చైర్మన్ నారాయణ బాబు, ప్రత్యేక కోర్టు ఎస్పీఈ, ఏసీబీ కేసులు, మూడవ తరగతి అదనపు జిల్లా జడ్జి క్షమాదేశ్ పాండే, నర్సంపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జి గిరిధర్, నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెనం శ్రీలక్ష్మి, జైలు వైద్యురాలు భావన, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రామిక మహిళల ఉపాధి రక్షణ చట్టాల అమలుకై పోరాడుదాం.

ప్రగతిశీల మహిళా సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి వై జానకి.




**కారేపల్లి ,నేటిధాత్రి:** అంతర్జాతీయ మహిళ ఉత్సవాన్ని ఈనెల ఒకటి నుండి 8 వరకు అన్ని గ్రామాలలో సదస్సులు సమావేశాలు నిర్వహి చాలని.పిలుపునిచ్చారు.సింగరేణి మండలం పేరుపల్లి జమల పెల్లి గ్రామాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సులను వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి వై జానకి మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న మహిళలపై అన్ని విధాలుగా ఇంట బయట పని ప్రదేశాలలో అవమానాలకు వేధింపులకు గురి అవుతున్నారని మతోన్మాద బిజెపి ఆర్ఎస్ఎస్ మను వాద భావజాలాలను మహిళలపై రుద్దుతూ వంటింటికి పరిమితం చేస్తున్నారని మహిళలపై దాడులు మానభంగాలు యాసిడ్ దాడులు చిన్నపిల్లలపై వృద్ధులపై అత్యాచారాలు హత్యలు నిత్యం జరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పోరాడి సాధించుకున్న హక్కులను చట్టాలను నేటి ప్రభుత్వాలు అమలకు పూలుకోకుండా తుంగలో తొక్కి వేస్తున్నారని వీటికి వ్యతిరేకంగా శ్రామిక మహిళల ఉపాధి రక్షణ చట్టాల అమలకై సమాజంలో మహిళలందరూ ఐక్యమై పోరాటాలలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం మండల నాయకులు ఆ లెం సుగుణ మంగమ్మ లక్ష్మి పద్మ జ్యోతి సుజాత నాగలక్ష్మి బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గీతంకు వన మహోత్సవ అవార్డు

మంత్రి వివేక్ చేతుల మీదుగా అందుకున్న గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ




**పఠాన్‌చేరు,నేటిధాత్రి:**హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గత ఏడాది (2025లో) చేపట్టిన పర్యావరణ స్థిరత్వం, హరిత కార్యక్రమాల నిరంతర నిబద్ధతకు గుర్తింపుగా వన మహోత్సవ అవార్డు □ 2026తో సత్కరించారు. హైదరాబాదులో జరిగిన కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ యొక్క 2025-26 వార్షిక సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖల మంత్రి జి.వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ అవార్డును అందుకున్నారు. పెద్దయెత్తున మొక్కలు పెంచడం, ప్రాంగణంలో పర్యావరణ హిత అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తున్న సంస్థలకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. గీతం హైదరాబాదు ప్రాంగణం నిరంతరం మొక్కల పెంపకం, పర్యావరణ అవగాహనా సదస్సులు, సమాజాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోంది. తద్వారా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనడానికి, ప్రాంగణంలో ఆ సంస్కృతిని నిరంతరం కొనసాగించేలా ప్రోత్సహిస్తోంది.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, వివిధ స్కూళ్ల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, పలు విభాగాల అధిపతులు తదితరులు ప్రతిష్టాత్మక వన మహోత్సవ అవార్డును అందుకున్నందుకు హర్షం వెలిబుచ్చారు. పర్యావరణ బాధ్యత, స్థిరమైన అభివృద్ధికి విశ్వవిద్యాలయం యొక్క నిరంతర నిబద్ధతకు గుర్తింపుగా వారు అభివర్ణించారు.

# ఐటిఐ కళాశాలలో ఏ.టీ.సీ సెంటర్ ప్రారంభం....



**తంగళ్ళపలి,నేటిధాత్రి:**మండలం మండపల్లి ఐటిఐ కళాశాలలో ఏ.టి.సి. సెంటర్.ను. ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా. మండపల్లి సర్పంచ్ గాధగోని .సాగర్ ఆధ్వర్యంలో ఏ.టి.సి. సెంటర్ ప్రారంభించడం జరిగిందని ఇందులో భాగంగా .ఏ.టీ.సీ. సెంటర్లో .15. రోజుల పాటు నైపుణ్య శిక్షణ ఆరు రకాల షార్ట్. టర్మ్ కోర్సులు ఉంటాయని మన ఐటిఐ కళాశాలలో శిక్షణ కోర్సులు ఇవ్వడం జరుగుతుందని. దీని ద్వారా ప్రభుత్వం ఉపాధి కల్పిస్తుందని ఇందులో .5000. వేల. మంది యువకులకు. అవకాశం కల్పిస్తుందని దీనిని యువత సద్వినియోగం చేసుకో.గలరని. ఈ సందర్భంగా తెలియజేస్తూ ఐటిఐ కళాశాలలో ప్రవేశపెట్టిన ఇటువంటి మంచి శిక్షణ కోర్సులను ప్రభుత్వ ఉపాధి .కల్పిస్తున్నందున. యువత ఎక్కువగా ఉపయోగించుకొని భవిష్యత్తులో. తన కాళ్ళ పై తాను నిలబడి స్వయం ఉపాధిగా.పని చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండపల్లి సర్పంచ్ గాధగోని సాగర్. ఐటిఐ. కళాశాల ప్రిన్సిపల్. కవిత. కార్యదర్శి.ముందం ప్రశాంత్. మాజీ సర్పంచ్ కదారిరామ్ రెడ్డి. ఇంద్రసేనారెడ్డి. అయితే కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నేటిధాత్రి కథనానికి ఎక్సైజ్ శాఖ స్పందన

అధిక ధరలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం

బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి


దుగ్గొండి మండలంలో
అధిక ధరలకు మద్యం విక్రయాలు

**దుగ్గొండి, నేటిధాత్రి:**దుగ్గొండి మండలంలో అధిక ధరలకు మద్యం విక్రయాలు అనే శీర్షికపై నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి స్పందించారు. దుగ్గొండి మండలం పరిధిలోని మూడు మద్యం దుకాణాలలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని నేటిధాత్రి దినపత్రికలో ప్రచురించిన వార్తా కథనంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దుగ్గొండి మండల పరిధిలో అక్రమ బెల్ట్ నిర్వహిస్తే చట్టరీత్య నేరమని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాలు నడిపితే లైసెన్సులు రద్దు చేస్తామని సిఐ తెలిపారు. బెల్ట్ షాపుల నిర్వహణ, అధిక ధరలకు మద్యం అమ్మకాల పట్ల స్పెషల్ డ్రైవ్ నిర్వహించి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి తెలిపారు.

# చెరువులో జేసీబీలతో తవ్వకాలు అధికారుల నిర్లక్ష్యమా?



**నెక్కొండ, నేటిధాత్రి:** నెక్కొండ మండలంలోని చిన్న కొరుపోలు గ్రామంలో ఉన్న ఊర చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ యంత్రాలతో తవ్వకాలు చేపడుతున్న ఘటన స్థానికంగా ఆందోళనకు దారి తీసింది. చెరువు పరిధిలో కొందరు ఆక్రమణదారులు జేసీబీలతో బావులు తవ్వడం, ఇప్పటికే ఉన్న బావుల్లోని పూడికను తొలగించడం జరుగుతుండటంతో గ్రామస్తులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.చెరువు వంటి ప్రజా సంపదలో ఇలాంటి పనులు అధికారుల అనుమతి లేకుండా జరగడం ఏమిటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. చెరువులు గ్రామాలకు జీవనాధారం కాగా, వాటిలో అక్రమ తవ్వకాలు కొనసాగితే భవిష్యత్తులో పర్యావరణానికి, నీటి నిల్వలకు తీవ్ర నష్టం కలిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో జిల్లా, మండల, గ్రామ స్థాయిలో హైడ్రా తరహా కఠిన వ్యవస్థ అవసరం ఉందని ప్రజలు కోరుతున్న తరుణంలో చెరువుల వంటి ప్రభుత్వ భూముల్లో ఇలాంటి అక్రమాలు జరగడం బాధాకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.కావున సంబంధిత రెవెన్యూ, పంచాయతీ రాజ్, నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే స్పందించి చెరువులో జరుగుతున్న తవ్వకాలను నిలిపివేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని చిన్న కొరుపోలు గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# సీసీ రోడ్డు పనులకు భూమిపూజా



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,నేటిధాత్రి:** ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కృషి చేస్తున్నట్లు చైర్మన్ జాము రవి అన్నారు. మూడుచింతలపల్లి పురపాలక సంఘంలోని 4 వార్డు మూడుచింతలపల్లి రాజ - కాలనీలో పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ సహకారంతో రూ. 12 లక్షల 88 వేల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పవన్ కుమార్, పంచాయతీరాజ్ ఏఈఈ సన షాహిన్, మున్సిపాల్ డిఈఈ స్ఫూర్తి, కౌన్సిలర్ ర్యాకల నీరజ్ గౌడ్, మేనేజర్ ఉష, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# మండుతున్న సూర్యులు....మండుతున్న ఎండలు...

**ఫిబ్రవరిలోనే సుర్రుమంటున్న సూర్యుడు...40 డిగ్రీలకు చేరువలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు...రాత్రి పూటా పెరుగుతున్న టెంపరేచర్.....అధికమవుతున్న కరెంట్ వినియోగం**

**వాతావరణ మార్పులతో వ్యాధులకు అవకాశం.....జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు**



**జహీరాబాద్,నేటిధాత్రి:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎండలు దంచికొడుతున్నాయి. వేసవి ప్రారంభం కాకముందే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. పలు ప్రాంతాల్లో 40 డిగ్రీలకు చేరువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3–4 డిగ్రీల మేర ఎకువగా రికార్డవుతున్నాయి. తేమ శాతం తగ్గడంతో జనం ఉకపోతతో ఇబ్బంది పడుతున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఈసారి అప్పుడే భానుడు విశ్వరూపం చూపుతున్నాడు. సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండలు ఉకిరిబికిరి చేస్తున్నాయి. మధ్యాహ్నం వేళల్లో భగభగ మండుతున్న ఎండని చూసి ప్రజలు ఇండ్ల నుంచి బయటికి వచ్చేందుకు భయపడుతున్నారు. ఫిబ్రవరిలోనే ఎండలో ఇలా ఉంటే వచ్చే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని రాజాపేటలో 37 డిగ్రీలు, ఆలేరులో 36.9, బీబీనగర్, రామన్నపేటలో 36.6 చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సూర్యాపేట జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 37.8 డిగ్రీలకు చేరుకున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి ఇప్పటి వరకు 20 రోజుల్లో 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగాయి. గతేడాది ఫిబ్రవరిలో 33 డిగ్రీల ఉష్ణోగ్రతలు మాత్రమే రికార్డ్ అయ్యాయి. మరోవైపు రాత్రి ఉష్ణోగ్రతలు కూడా పెరిగిపోతున్నాయి. మండే ఎండలకు తోడు గాలిలో తేమ శాతం కూడా పడిపోతున్నది.



**మొదలైన ఏసీలు, కూలర్ల వాడకం.....** జిల్లాలో కరెంట్‌కు డిమాండ్ పెరిగిపోయింది. ఎండలు విపరీతంగా కొడుతుండటంతో విరివిగా విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారు. గత నెలలో రోజుకు 8 మిలియన్ యూనిట్ల కరెంట్ వాడగా, ఇటీవల 9 మిలియన్ యూనిట్లకు పెరిగింది. ఎండలు, ఉకపోత ధాటికి తాళలేక ప్రజలు ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు వినియోగిస్తున్నారు. ఈ నెలాఖరులో 10 మిలియన్ యూనిట్లకు పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**సీజనల్ వ్యాధులకు ఆసారం..** చలి కాలం పోయి, వేసవి వచ్చేస్తున్నది. దీంతోపాటు సీజనల్ వ్యాధులు కూడా దరి చేరే ప్రమాదం ఉంది. జ్వరం, జలుబు, అతిసారం, నీళ్ల వీరేచనాలు వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ సీజన్‌లో వచ్చే ఆటలమ్మ(చికెన్ పాక్స్), కామెర్లు వచ్చే ఆసారం ఉంది. గవద బిళ్లలు, టైఫాయిడ్ , పొంగు కూడా వ్యాపించే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.**ద్రవ పదార్థాలు తీసుకోవాలి..** ఎండలు ఎకువగా ఉండటంతో తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఆరు బయట పనిచేసే వారు సూర్యరశ్మి కాపాడుకునేలా జాగ్రత్త పడాలి. తరుచూ నీళ్లు తాగాలి. ఎకువగా నిమ్మరసం, కొబ్బరి నీళ్లు లాంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలి. తెలుపు రంగు, లేత రంగులు పలుచని కాటన్ వస్త్రాలు ధరించాలి. తలకు వేడి తగలకుండా టోపీ పెట్టుకోవాలి. ఓఆర్ఎస్ ద్రావణం తాగితే వడదెబ్బ నుంచి కాపాడుకోవచ్చు. చంటిపిల్లలు, గర్భిణులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు వడగాల్పులకు గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వడదెబ్బకు గురైన వారిని ప్రాథమిక చికిత్స అనంతరం స్థానిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలి. కాఫీలు, టీలు అధిక వేడి సమయంలో తీసుకోకూడదు.



**పిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలి.....** చలి కాలం ముగుస్తున్నది. వేసవి సమీపిస్తున్నది. కాలం మారుతుండటంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. నీరు ఎంత ఎకువ తీసుకుంటే అంత మంచిది. ఎండలో ఎకువగా తిరిగితే డయేరియా రావొచ్చు. చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి. రానున్న రోజుల్లో వృద్ధులు వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలి. డాక్టర్ రమ్య ఝరాసంగం మండల వైద్యాధికారి

## కుషాయిగూడ కాటమయ్య దేవాలయాన్ని దర్శించుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే



**కుషాయిగూడ,నేటిధాత్రి:** కుషాయిగూడలోని కాటమయ్య దేవాలయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే కి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ,స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల ఝూన్సీ లింగాపూర్ బీసీకాలనీ లో స్వయం పరిపాలన దినోత్సవం...



**రామాయంపేట మార్చి 9,నేటిధాత్రి:** రామాయంపేట మండలం ఝూన్సీ లింగాపూర్ బీసీ పాఠశాలలో సోమవారం నాడు స్వయంపాలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఐదవ తరగతి విద్యార్థులు సహర్ష్ డి ఈ ఓ గా నందీశ్వర్ ఎంఈఓ గా మనీష్ గౌడ్ హెడమాస్టర్ గా యశ్వంత్ పి ఈ టి గా రామకృష్ణ శివప్రసాద్ శివతేజలు ఉపాధ్యాయులుగా మహిళా ఉపాధ్యాయులుగా నందిత తేజస్విని అవంతిక రిషిక మరియు శ్రీనిధి విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి నరసింహారావు ఉపాధ్యాయులు రవికుమార్ పాల్గొని ఉపాధ్యాయులైన విద్యార్థులను అభినందించి బహుమతులు ఇవ్వడం జరిగింది.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్,నేటిధాత్రి:** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పవిత్ర మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు అన్నారు సాయంత్రం సంగారెడ్డి జిల్లా పారామెడిక్స్ ఆర్.ఎం. పి , పి.ఎం .పి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మైనారిటీ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కార్మికులకు సన్మానం



**రామడుగు, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం తిర్మలాపూర్ గ్రామంలో మహిళా దినోత్సవ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, మహిళా వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ మహిళా సిబ్బంది, తదితర మహిళ మునులను శాల్వతో సన్మానించిన చొప్పదండి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు లేనిదే మనగడ లేదన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోడీ రవీందర్, ఉప సర్పంచ్ కట్ల రాములు, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతి పత్రం



**రామడుగు,నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో కొత్తపల్లి నుండి వయా రుద్రారం, రంగసాయిపల్లె, దత్తోజిపేట, లక్ష్మీపూర్, గ్రామాల నుండి గుండి గ్రామం వరకు రోడ్ వేయాలని మరియు బస్ రెగ్యులర్ గా నడవాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా వెంటనే స్పందించి పంచాయతీరాజ్ డిఈకి మరియు ఆర్టిసి ఆర్ఎమ్ కీ ఫోన్ చేసి వెంటనే పనులు ప్రారంభించి, సమస్య పరిష్కరించాలని ఆదేశించిన మేడిపల్లి సత్యం. ఈసందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణ రెడ్డి, సర్పంచులు ద్యావ అనంతరెడ్డి, గుడ్ల శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె రాంరెడ్డి, బీమా ఈశ్వర్, గంటల రవీందర్ రెడ్డి, కట్ల వెంకటేశ్, బండారి పర్సారాములు, పిట్టల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి-డాక్టర్ లతవిశ్వజన్



**చొప్పదండి, నేటిధాత్రి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలోని అక్షయ పాఠశాలలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ లతవిశ్వజన్ మాట్లాడుతూ మహిళలందరూ ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని, అదేవిధంగా మహిళలందరూ ఉన్నత విద్యను అభ్యసించి, అన్ని రంగాల్లో ముందుండాలన్నారు రానున్న రోజుల్లో మహిళలు అందరూ రాజకీయంగా ఎదగాలని ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి పాఠశాల సిబ్బందికి సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో అక్షయ పాఠశాల కరస్పాండెంట్ తమ్మిడి కనుకరాజు, ప్రిన్సిపాల్ శ్రీమతి, హుజురాబాద్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అక్షయ్, సిద్ధెంకి, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం..

**జీడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో 5కే రన్ ర్యాలీ**



**నేటిధాత్రి, వరంగల్:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే సందేశంతో సోమవారం జీడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో 5కే రన్ ర్యాలీ నిర్వహించారు. పోచమ్మ మైదాన్ జంక్షన్ నుంచి హనుమకొండ వెయ్యిస్థంభాల గుడి వరకు జరిగిన ఈ ర్యాలీలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లు డా. సత్య శారద, చాహత్ బాజ్ పాయ్, వరంగల్ కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా ఆరోగ్యకర జీవన విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించారు.

## ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం.



**చిట్యాల,నేటి దాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని రామచంద్రాపూర్ మరియు కైలాపూర్ గ్రామ శివారులో సోమవారం జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉద్యాన పంటలపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. అలాగే డ్రిప్ పరికరాల పనితీరుపై జైన్ డ్రిప్ కంపెనీ ద్వారా ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ. సునీల్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఉద్యాన పంటల సాగులో రైతులు అనుసరించాల్సిన మెలకువలు మరియు పంటల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. అదేవిధంగా ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యాన పంటల సాగు ద్వారా రైతులు తక్కువ భూమిలో ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్ పామ్ వంటి ఉద్యాన పంటల సాగు ద్వారా మార్కెట్‌లో మంచి ధర లభించి రైతుల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. అలాగే డ్రిప్ సాగు విధానాన్ని అనుసరించడం ద్వారా నీటి పొదుపు జరిగి పంటల ఉత్పత్తి పెరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా సమీకృత ఉద్యాన అభివృద్ధి పథకం తెలంగాణ సూక్ష్మ నీటి పారుదల పథకం నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ పామ్ వంటి పథకాల ప్రాముఖ్యత మరియు వాటి ద్వారా రైతులకు లభించే ప్రయోజనాలను రైతులకు వివరించారు. అదేవిధంగా రైతులు పంట మార్పిడి విధానాన్ని అనుసరించడం ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని సూచించారు. కార్యక్రమం అనంతరం జైన్ డ్రిప్ కంపెనీ జోనల్ మేనేజర్ భవాని ప్రసాద్ రైతులకు డ్రిప్ వ్యవస్థ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వహణ పద్ధతులు మరియు నీటి పొదుపు ద్వారా పంటల ఉత్పత్తి పెంపు గురించి వివరించారు.

అలాగే కార్యక్రమం అనంతరం తెలంగాణ ఉద్యాన మిషన్ పథకం కింద రైతులకు కూరగాయల మినీ కిట్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి రామాచారి, రామచంద్రాపూర్ సర్పంచ్, ఆయిల్ పామ్ ఇన్‌చార్జ్ వాసు, ఫినోలెక్స్ కంపెనీ ప్రతినిధి శ్యాం కుమార్, రైతులు వల్లకొండ లింగారెడ్డి, సమ్మిరెడ్డి, గంపల రమేష్, మధుకర్, సతీష్, ఆయిల్ పామ్ మండల ప్రతినిధులు సాయి, ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో నూతన ఎన్నికైనా పద్మశాలి కౌన్సిలర్లకు సత్కారం



**సిరిసిల్ల టౌన్,నేటిధాత్రి:** సిరిసిల్ల పట్టణంలోని నూతనంగా ఎన్నికైన పద్మశాలి కౌన్సిలర్లను సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం సంఘం అధ్యక్షుడు దూడం శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా దూడం శంకర్ మాట్లాడుతూ పద్మశాలి సమాజానికి చెందిన వారు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా రాజకీయ రంగంలో ముందుకు రావడం సమాజానికి గర్వకారణమని తెలిపారు. సిరిసిల్లలో పద్మశాలి కౌన్సిలర్లుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని సూచించారు. సిరిసిల్ల పట్టణ చైర్మన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ..ప్రజల విశ్వాసంతో గెలిచిన తాము వారి కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ భాగస్వాములమవుతామని తెలిపారు. సిరిసిల్ల పట్టణ వైస్ చైర్మన్ దార్ల సందీప్ మాట్లాడుతూ.. పద్మశాలి మార్కండేయ



దేవస్థానానికి నిర్మాణ పనులకు గాని మా వంతు కృషి చేస్తామని తెలిపారు. సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి మరియు పద్మశాలి సమాజ పురోగతికి తాను కృషి చేస్తానని, ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ముందుండి సహాయం చేస్తానని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో నూతన చైర్మన్గా ఎన్నికైన జిందం కళా చక్రపాణి, వైస్ చైర్మన్ దారుల సందీప్, గొల్లపల్లి నీరజ వేముల రాములు, బొద్దుల శ్రీనివాస్, మెరుగు పద్మ, తదితర కౌన్సిలర్లకు సత్కారం చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి కోడం శ్రీనివాస్, సభ్యులు జిందం చక్రపాణి, గాజుల బాలయ్య, గుండ్లపల్లి పూర్ణచందర్, గుండ్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన మాధవి..

# కన్నీళ్ల కుటుంబానికి ధైర్యం..

**మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్.. దుఃఖంలో ఉన్న కుటుంబానికి మాధవి అండ..కన్నీళ్ల మధ్య మానవత్వం.. బాధిత కుటుంబానికి మాధవి సహాయం..**



**రామాయంపేట,మార్చి,నేటిధాత్రి:**కుటుంబానికి ఆధారమైన వ్యక్తి ఆకస్మికంగా దూరమైతే ఆ ఇంట్లో మిగిలేది కన్నీళ్లుడ నిస్సహాయత మాత్రమే. అలాంటి దుఃఖంలో మునిగిపోయిన కుటుంబానికి ఓదార్పుగా నిలబడుతూ, "ప్రజాప్రతినిధి అంటే ఇదే" అని మరోసారి నిరూపించారు రామాయంపేట 10వ వార్డు కౌన్సిలర్ మద్దెల మాధవి రమేష్. మాట ఇచ్చినప్పుడు మాత్రమే కాదుడ ఆపద వచ్చినప్పుడు కూడా ప్రజలతోనే ఉంటానని చూపిస్తూ మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచారు.రామాయంపేట మున్సిపల్ పరిధిలోని ఉప్పరి బస్తీకి చెందిన ముజరేకర్ నివాస్ ఈ నెల 15-02-2026న ప్రమాదవశాత్తు మరణించడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కుటుంబానికి అండగా నిలిచిన వ్యక్తి ఒక్కసారిగా దూరమవడంతో భార్యా పిల్లలు సహా కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఆ ఇంటి గడప దాటిన ప్రతి ఒక్కరి కళ్లలోనూ కన్నీళ్లుడ హృదయాల్లో బాధ మాత్రమే కనిపించింది.ఈ విషాద వార్త తెలిసిన వెంటనే 10వ వార్డు కౌన్సిలర్ మద్దెల మాధవి రమేష్ స్పందించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పడంతో పాటు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన "ఆపద సంపద" హామీని నిలబెట్టుకుంటూ రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. కష్టసమయంలో అండగా నిలిచిన ఆమె చర్యకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాధవి రమేష్ మాట్లాడుతూడ ప్రజలు ఇచ్చిన బాధ్యత తనకు పదవి మాత్రమే కాదని, అది సేవ చేసే అవకాశం అని అన్నారు. ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు ముందుండి సహాయం చేయడం ప్రజాప్రతినిధిగా తన కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రజల కష్టాల్లోనే ప్రజాప్రతినిధి నిజమైన బాధ్యత బయటపడుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఆపద సమయంలో అండగా నిలిచిన కౌన్సిలర్ మాధవి రమేష్ మానవత్వాన్ని చాటిన ఈ సంఘటన స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.మానవత్వమే పెద్ద రాజకీయమనిడ ఆపదలో చేయి అందించినవారే నిజమైన ప్రజా ప్రతినిధులని మరోసారి గుర్తు చేసింది ఈ ఘటన.

# సిరిసిల్లలో ప్రజా పాలన ప్రగతి

## ప్రణాళికలో భాగంగా 5కే రన్ నిర్వహణ




**సిరిసిల్ల టౌన్,నేటిధాత్రి:**సిరిసిల్ల పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం ఉదయం 5కే రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ కూడలి నుండి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన ఈ రన్‌లో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బతుకమ్మ ఘాట్ వద్ద ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు సంబంధించిన ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో పారిశుధ్య నిర్వహణకు ప్రతి పౌరుడు బాధ్యతగా సహకరించాలని కోరారు. గతంలో సిరిసిల్ల పట్టణం సాధించిన అవార్డులను మళ్లీ సాధించేందుకు ప్రజలందరూ కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతో సిరిసిల్ల పట్టణాన్ని స్వచ్ఛమైన, పర్యావరణ హిత పట్టణంగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిల్ సభ్యులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు అభయ హస్తం పథకం అమలు చేయాలి

**ఈనెల 18న దళిత మహాసభ విజయవంతం చేయండి...ఎం హెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్ తిక్కరాజు మాదిగ పిలుపు**



**భూపాలపల్లి,నేటిధాత్రి:** ఎస్సీలకు అంబేద్కర్ అభయ హస్తం 12 లక్షల రూపాయలు పథకం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న హన్మకొండలోని హరిత కాకతీయ లో జరుగు దళిత మహాసభను విజయవంతం చేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఎంహెచ్పిఎస్ జిల్లా కన్వీనర్ తిక్క రాజు మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ ఆదేశాల మేరకు జయశంకర్ జిల్లా కేంద్రంలో దళిత మహాసభకు సంబంధించినటువంటి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిక్క రాజు మాదిగ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చేవెళ్లలో జరిగిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ సభలో అంబేద్కర్ అభయ హస్తం పేరుతో 12 లక్షల రూపాయలు పథకాన్ని తీసుకొస్తామని కాంగ్రెస్ అగ్ర నేతలు ఖర్గే, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి దళితులకు ఇచ్చిన హామీ ఏమైనాట్లని ప్రశ్నించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో దళితులకు దళిత బంధ పేరుతో 10 లక్షల రూపాయలు అందించిందని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఈ పథకం అమలు చేయకుండా దళితులను మోసం చేస్తున్నారన్నారు ఎస్సీ కార్పొరేషన్ ను మూడు విభాగాలుగా విభజించి తక్షణమే కార్పొరేషన్ చైర్మన్ ల నియమించాలని డిమాండ్ చేశారు. హనుమకొండలో జరిగే దళిత మహాసభ దళితులంతా పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టేవాడ సమ్మయ్య, తిక్క మల్లయ్య, రడపాక సారయ్య, మొలుగూరి సారయ్య, కార్తీక్, నర్సింహులు, విజయ్, రాజారాం, లక్ష్మి, లావణ్య లు పాల్గొన్నారు.

# బస్టాండుకు మోక్షం కలిగేనా.....?

**ఇబ్బందుల్లో ప్రయాణీకులు.....కన్నెత్తి చూడని ఆర్టీసీ అధికారులు.....**




**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండు అస్తవ్యస్తంగా వయారైంది. శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయానికి ప్రతిరోజు భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అప్పటి ప్రజాప్రతిని ధులు, అధికారులు బస్టాండ్ నిర్మాణానికి పూనుకున్నారు. 1991 మార్చి 28న అప్పటి మంత్రి సత్యనారాయణరావు శంకుస్థాపన చేశారు. ఈ బస్టాండు నిర్మాణం పూర్తి చేసు కున్న తర్వాత ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. 1997 జూన్ నెలలో అప్పటి ఎమ్మెల్యే జంగల్ బాగన్న మెదక్ ఎంపీ స్వర్గీయ బాగారెడ్డి చేతుల మీదుగా ఆర్టీసీ బస్టాండ్ సు ప్రారంభించారు.



అధికారుల నిర్లక్ష్యం ప్రజా ప్రతినిధులు అలసత్వం వల్ల బస్టాండు పూర్తిగా వాడుకలోకి రాలేదు. దీంతో బస్సులు బస్టాండ్లోకి రాకుండానే నేరుగా ఝరాసంగంలోని చౌరస్తా వద్ద బస్సులుఆటోలు నిలుపుతున్నారు.ఆర్టీసీ బస్టాండు ఉన్నప్పటికీ బస్టాండ్లోకి ప్రయాణికులు రాకపో వడంతో చౌరస్తా నుండే ప్రయాణీకులను తీసుకెళ్తున్నారు. బస్టాండ్ లో సరైన సదుపా యాలు కల్పించడంలో ఆర్టీసీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. బస్టాండ్ లో రెండు దురాణాలు, మరుగుదొడ్లు, బస్సులు నిలిచేందుకు స్టేజీలు, దాంతోపాటు కూర్చు నేందుకు దిమ్మెలు కూడా ఏర్పాటు చేశారు. బస్టాండ్ లోకి బస్సులు వెళ్లకపోవడం, ఆర్టీసీ అధికారులు బస్టాండ్ వైపు కన్నెత్తి చూడకపో వడంతో బస్టాండ్ లోని రెండు దుకాణాల షటర్లు గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లారు. వీటితోపాటు ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన దిమ్మెలతో పాటు ఫోరింగ్ కు వేసిన శాబాద్ బండలను సైతం తీసుకెళ్ళారు. అయినప్పటికీ ఆర్టీసీ అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించ డంతో బస్టాండ్ పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో పేరుకుపోయింది. గీత రెండు సంవత్సరాల క్రితం బస్టాండ్ ముందు ప్రైవేటు వ్యక్తులకు సిమెంటు స్తంబాలు ఏర్పాటు చేసేందుకు ఆర్టీసీ అధి కారులు లీజుకి ఇచ్చినప్పటికీ బస్టాండ్ మాత్రం పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. చౌరస్తా వద్ద దుకాణాల సముదా యాలు ఉండడం వల్ల బస్సులు, ఆటోలు ఆపడంతో ట్రాఫిక్ సమస్య ఎదురవుకుంది ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం,ఝరాసంగం బస్టాండ్ నిర్వహణ పైజహీరాబాద్ డిపో మేనేజర్ స్వామి మాట్లాడుతూ గత నెల రోజుల క్రితమే మహా శివరాత్రి పర్వదినం రోజున బస్టాండ్ ను శుభ్రం చేశామని, అక్కడికి బస్సులు వచ్చి పోతున్నాయని చెప్పడం గమనార్హం. బస్టాండ్ లోని రెండు దురా ణాల సముదాయాలకు సంబంధించి షట్టర్లు లేవని ఆడగగా తాము ఎప్పటిక ప్పుడు బస్టాండ్ ను పరిశీలిస్తున్నట్లు. తమతో పాటు తమ సిబ్బంది కూడా బస్టాండ్ పరిశీలిస్తున్నట్లు తెలిపారు.స్వామి, ఆర్టీసీ మేనేజర్




# హద్నూరును ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని ఎంపీకి వినతి



**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని హద్నూరును ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని స్థానికులు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ను కోరారు. హద్నూరు గ్రామ శివారులో జరుగుతున్న 26వ ఉజ్జీవ కూటముల జాతరోత్సవాల్లో పాల్గొన్న ఎంపీకి గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్తో పాటు పలువురు వినతి పత్రాన్ని అందజేశారు. మండలం విస్తీర్ణం ఎక్కువగా ఉండటంతో పరిపాలనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, హద్నూర్ను మండల కేంద్రంగా ప్రకటిస్తే పరిసర గ్రామాలకు అభివృద్ధి అవకాశాలు పెరుగుతాయని వారు పేర్కొన్నారు. అలాగే హద్నూర్ రామతీర్థం, హద్నూర్ తాండాలకు చెందిన పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధికి, గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎంపీని విజ్ఞప్తి చేశారు.

# చిల్లేపల్లి గ్రామ సర్పంచ్ కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**తెలంగాణ రాష్ట్రసెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి...ధరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాఎసిద్ధం.ఉజ్వల్ రెడ్డి ....**



**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్ ఝరాసంఘం మండలం చీలపల్లీ గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి గారీ కూతురు నవీత-సాయిరాం రెడ్డి గార్ల వివాహం న్యాల్కల్ ముంగి క్రాస్ రోడ్డు శ్రీఆదిలక్ష్మీ కళ్యాణ మండపం లో ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సిద్దం.ఉజ్వల్ రెడ్డి గార్లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఝరాసంఘం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హన్మంతరావు పాటిల్,మాజీ జెడ్పీటీసీ భాస్కర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని,సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,కౌన్సిలర్ అరుణ్ కుమార్,ఉదయ్ శంకర్ పాటిల్,అశ్విన్ పాటిల్,హఫీజ్,జగదీశ్వర్ రెడ్డి,నర్సింహా యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి గురైన అంబేద్కర్ జంక్షన్

**కొద్దినెలలుగా నిలిచిపోయిన వాటర్ ఫౌంటెన్ .....ఫౌంటెన్ చుట్టూ పేరుకుపోయిన చెత్త ....అసంతృప్తి వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు**



**పరకాల,నేటిధాత్రి:**
పట్టణ సుందరీకరణలో భాగంగా పరకాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటెన్ ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై నిలిచిపోయింది.పట్టణానికి మరింత అందాన్ని తీసుకురావాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ ఫౌంటెన్ కొన్ని నెలలుగా పనిచేయకపోవడంతో స్థానిక ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు .ఫౌంటెన్ పనిచేయకపోవడంతో అందులో టీ గ్లాసులు,ప్లాస్టిక్ కప్పులు,ఇతర చెత్త చెదారం పేరుకుపోయి దయనీయ స్థితికి చేరిందని ప్రజలు వాపోతున్నారు.పట్టణం మధ్యలో ఉన్న ముఖ్యమైన ప్రదేశంలో ఈ విధంగా ఫౌంటెన్ నిరుపయోగంగా ఉండటం సరికాదని స్థానికులు అంటున్నారు.అంబేద్కర్ విగ్రహం వద్దకు ప్రతిరోజూ అనేక మంది ప్రజలు,ప్రయాణికులు, యువత రాకపోకలు సాగిస్తుంటారు.అలాంటి ప్రాధాన్యత కలిగిన ప్రదేశంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటెన్ ఈ విధంగా నిలిచిపోవడం వల్ల పట్టణ సుందరీకరణకు మచ్చలా మారిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులు వృథా కాకుండా ఉండాలంటే అధికారులు వెంటనే స్పందించి ఫౌంటెన్‌ను మరమ్మతులు చేయించి తిరిగి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.అలాగే ఫౌంటెన్ చుట్టూ పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రతను పాటించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.సంబంధిత అధికారులు దృష్టి సారించి ఫౌంటెన్‌ను పునరుద్ధరించి పట్టణ సుందరీకరణకు మళ్లీ ప్రతీకగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

**ఈ ప్రదేశాన్ని నిర్లక్ష్యం చేయడం చాలా బాధాకరం**

**డిఎస్పీ పట్టణ అధ్యక్షులు బొచ్చు నాగరాజు ...**పట్టణ సుందరికరణ నిమిత్తం అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటెన్ పై అధికారులు పాలకులు చూపుతున్న నిర్లక్ష్య వైఖరి సరికాదు.గతంలో సాయంకాలం అవ్వగానే కనుసొంపుగా ఈ ప్రదేశం ఆహ్లాదకరంగా కల్లు చెమ్మగిల్లే లైట్లతో సుందరంగా ఉండేది కానీ ఇప్పుడు పనిచేయని పరిస్థితిలో కనపడటం పాలకులు అధికారులు కన్నెత్తి ఇటు చూడకపోవడం బాధాకరం.ఫౌంటెన్‌లో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రతను నిర్వహించాలి వాటర్ ఫౌంటెన్ మళ్లీ పనిచేసేలా వెంటనే చర్యలు తీసుకొని అంబేద్కర్ సర్కిల్‌కు పూర్వ వైభవాన్ని తీసుకురావాలి.

# రాజీవ్ గాంధీ విగ్రహ అవమానంపై కఠిన చర్యల డిమాండ్



**మెట్ పల్లి మార్చి 9, నేటిధాత్రి:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పులు తొడిగిన నిందితులకు కఠిన చర్యలు తీసుకోవాలని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా కోరారు ఈ సందర్భంగ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహనికి చెప్పులు తొడగడం క్షమించరాని చర్య అని, నిందితులు ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో తెలంగాణా ఉద్యమ సమయంలో రాజీవ్ గాంధి విగ్రహాన్ని ఉద్యమకారులు ధ్వంసం చేసారని, స్థానిక కాంగ్రెస్ నాయకుల సహకారంతో ఇటీవల బాగుచేయించామని, ఈ క్రమంలో ఇలాంటి చర్యలు చేపట్టడం అనైతిక చర్య అన్నారు. భారత దేశానికి వన్నె తెచ్చిన ప్రధాని రాజీవ్ గాంధీ అని, రాష్ట్రాన్ని ప్రగతిపతంలో నడిపిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న నిందితులను ఉపేక్షించమని ఆయన హెచ్చరించారు.

# అభివృద్ధి పనులను కొనసాగిస్తూ పెండింగ్ ఫైళ్లను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తూ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ వరకుహాకార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ,మండల, నియోజకవర్గ,జిల్లా,రాష్ట్ర స్థాయిలలో 99 రోజుల పాటు కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్లనుహాపూర్తిగా పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల అధికారులు వారి పరిధిలోని అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తిహాచేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యనుహాపెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకు,ఇతర నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం, మంచినీటి సరఫరా అభివృద్ధి లక్ష్యం పనిచేయాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




**భూపాలపల్లి, నేటిధాత్రి:** చెరువులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించి హద్దులు ఏర్పాటు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి దత్తత తీసుకున్న వార్డులల్లో సీఎస్ఆర్, డిఎం ఎఫ్టి నిధులతో విద్యుత్తు, మంచినీరు, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగరేణి దత్తత కాలనీలలో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగడం లేదని, సింగరేణి, మున్సిపాల్టీ మాది కాదంటే మాది కాదని పట్టించుకోకుండా వదిలేస్తున్నారని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్యం, మంచినీటి సరఫరా అభివృద్ధి బాధ్యత సింగరేణి తీసుకోవాలని తెలిపారు. ఫారెస్ట్, సింగరేణి, రెవెన్యూ భూ సమస్య పరిష్కారానికి సంయుక్తంగా సర్వే నిర్వహించి ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఖచ్చితంగా హాజరు కావాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని మున్సిపాల్టీ పరిధిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. కొన్ని వార్డులలో మిషన్ భగీరథ వాటర్ పైపు లైన్ లీకేజీ, మరమ్మత్తులు చేయడం లేదని మరమ్మతులు నిర్వహించాలని తెలిపారు. చేతి పంపులు మరమ్మతులు నిర్వహించి మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్ద చెరువు బండ్ ను అభివృద్ధి చేయాలన్నారు. తుమ్మల చెరువును కోటి రూపాయలతో ఇప్పటికే అభివృద్ధి చేశామని, ఇంకా ఉన్న చెరువులను సింగరేణి అభివృద్ధి చేయాలని తెలిపారు. 19, 30 వార్డుల మధ్య ఉన్న పాత వాటర్ ట్యాంకును తొలగించాలని తెలిపారు. గత10 సంవత్సరాలు నుండి సింగరేణి వార్డులలో అభివృద్ధి నిర్వీర్యం అయిందని, గెలిచినా ఓడినా అభివృద్ధి జరగాలని అన్నారు. దేవాలయాలు రహదారుల అభివృద్ధికి సింగరేణి ఆటంకం కలిగించొద్దని తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలోని అన్ని వార్డులలో హెచ్ పివి వ్యాక్సిన్ పంపిణీ జరుగుతుందని వసతి గృహాలు సంక్షేమ అధికారులు, విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు అవగహన కల్పించి వాక్సిన్ ఇప్పించాలని తెలిపారు. కోతుల సమస్య నివారణకు సింగరేణి, మున్సిపల్ సంయుక్తంగా యుద్ధ ప్రాతిపదికన కోతులు పట్టించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సింగరేణి ఉపరితల గని బ్లాస్టింగ్ వల్ల ఇళ్లు పగుళ్లు వస్తున్నాయని రక్షణ చర్యలు తీసుకోవాలని సింగరేణి అధికారులకు సూచించారు.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. కావాల్సిన నిధుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ఇచ్చిన రుణాలపై నివేదిక ఇవ్వాలని, అనర్హులకు ఇస్తే రికవరీ చేస్తామని తెలిపారు. వేసవిలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు చర్యలు తీసుకోవాలని ఇందుకోసం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహణకు ముందు అజెండా సభ్యులకు ముందుగానే ఇవ్వాలని, తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాసరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండల పరిధిలోని కక్కర్వాడ గ్రామాల్లో నడుస్తున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో మంజుల సోమవారం పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని, కూలీల సంఖ్య పెంచాలని, ప్రతి కూలి సరైన కొలత ప్రకారం పనిచేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు శశి కుమార్ సూచించారు. పనుల నాణ్యతను, మాస్టర్ రోల్స్ ను పరిశీలించారు. కూలీలకు మంచినీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా, కొలతల ప్రకారం పనిచేయాలని, దాని ప్రకారమై వేతనాలు చెల్లింపు జరుగుతుందని తెలిపారు. పనుల్లో జాగ్రత్త వహించి ఎలాంటి లోటుపాట్లు ఉండకుండా చూసుకోవాలని ఆదేశించి కూలీలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ రాజ్ కుమార్ గ్రామ సర్పంచ్ హేమలత భాస్కర్ వార్డు మెంబర్ పంచాయత్ సెక్రెటరీ సర్పంచ్ ఆయా గ్రామాల పాల్గొన్నారు.


# బాల కార్మికుల నివారణకు చర్యలు ఏంటి లోక్‌సభలో ఎంపీ గురుమూర్తి ప్రశ్న..




**తిరుపతి, నేటిధాత్రి:** దేశంలో బాల కార్మికుల నివారణ, అసంఘటిత రంగం, కుటుంబ ఆధారిత చిన్నతరహా పరిశ్రమల్లో పిల్లలను ఉపయోగిస్తున్న అంశాలపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి లోక్‌సభలో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కర్లందాజే సమాధానం ఇచ్చారు. బాల కార్మికుల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం బాల కార్మికుల నిషేధం, నియంత్రణ చట్టం 1986 ను అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ చట్టం ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలను ఏ విధమైన పనుల్లోనూ నియమించడం పూర్తిగా నిషేధించబడిందని పేర్కొన్నారు. అలాగే 14 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న బాల, బాలికలను ప్రమాదకరమైన పనుల్లో పనిచేయించడం కూడా చట్టం నిషేధించిందని వివరించారు. అయితే పిల్లలు పాఠశాల సమయం తరువాత లేదా సెలవుల సమయంలో మాత్రమే ప్రమాదకరం కాని కుటుంబ ఆధారిత పనుల్లో సహాయం చేయడానికి అనుమతి ఉందని మంత్రి పేర్కొన్నారు. 2016లో ఈ చట్టంలో మార్పులు చేసి "పిల్లలు" అనే పదానికి నిర్వచనాన్ని ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009లో పేర్కొన్న విధంగా తప్పనిసరి విద్యా వయస్సుకు అనుగుణంగా మార్చినట్లు తెలిపారు. చట్టం అమలును మరింత బలోపేతం చేయడానికి జిల్లా స్థాయిలో జిల్లా సమన్వయ అధికారి, ప్రత్యేక కార్యాచరణ బృందాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. బాల కార్మికుల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వాటిపై చర్యలు తీసుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక ఆన్‌లైన్ వేదికను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ వేదిక ద్వారా బాల కార్మికులకు సంబంధించిన ఫిర్యాదులను నమోదు చేసి, వాటి పరిష్కారాన్ని పర్యవేక్షించే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎంపీ వ్యాఖ్య: ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులు, భవిష్యత్ భారత నవనిర్మాణ సారధులు విద్యాభ్యాసం చేయాల్సిన వయసులో వారి ఆశలను, హక్కులను చిదిమేయడం నేరమని అన్నారు. ప్రతి పిల్లవాడికి విద్య పొందే హక్కు ఉందని, చిన్న వయస్సులోనే పనుల్లోకి వెళ్లే పరిస్థితులు రాకుండా ప్రభుత్వం, సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. బాల కార్మికుల వినియోగాన్ని నివారించడానికి కఠినమైన చట్టాలను అమలు చేయాలనని ఆయన కోరారు.

# రైతులను ముంచుతున్న ఫర్టిలైజర్ షాప్ యజమానులు

- 266,రూ యూరియా బస్తా 300 రూపాయలకు అమ్ముతున్నారు..
- కలెక్టర్ ప్రతిమ సింగ్ కు ఫిర్యాదు చేసిన అప్పాజీపల్లి గ్రామస్తులు....
- అధిక ధరలకు విక్రయిస్తున్న వారి లైసెన్సులు రద్దు చేయండి జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....



**కొల్చారం, నేటిధాత్రి:** మెదక్ జిల్లా కొల్చారం మండలంలో ఉన్న ఫర్టిలైజర్ షాపుల యజమానులు రసీదులలో యూరియా బస్తా 266, రూపాయలకు అమ్ముతున్నట్లు నమోదు చేస్తూ మూడు వందలకు విక్రయిస్తున్నారని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం ఉదయం కొల్చారం మండలం అప్పాజీ పల్లి లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పంటల నమోదు యాప్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ వచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మండలంలోని రంగంపేట, దుంపలకుంటలోని ఎరువుల దుకాణాలకు గత రెండు రోజుల క్రితం యూరియాసరఫరా కాగా బస్తా 300 రూపాయలు చొప్పున విక్రయించారని, ఈ విషయమై మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వెంటనే సంబంధిత ఎరువుల దుకాణాల లైసెన్సులు రద్దు చేయాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ ను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 40 వినతులు...




**తిరుపతి, నేటిధాత్రి:** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 28 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 12 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ ఎస్.కె.బాబు, ఆంజనేయులు కమిషనర్ ను కోరారు. స్థానిక నాల్గవ వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, బలిజ వీధిలో ప్రమాధకరంగా ఉన్న చెట్టును తొలగించాలని, సింగాల గుంటలోని అమ్మవారి ఆలయం వద్ద గుంతలు పూడ్చాలని, మరుగుదొడ్ల నీరు రోడ్డు పైకి రాకుండా చూడాలని, సుందరయ్య నగర్ నందు యూడీస్ సరిగా లేనందున త్రాగునీరు కలుషితం అవుతోంది పరిష్కరించాలని, బీమాస్ హోటల్ వద్ద చెత్త కుప్పల వలన మురుగునీరు రోడ్లపైకి వస్తోంది పరిష్కరించాలని, అనంత వీధిలో అనుమతులు లేని నిర్మాణాలు ఆపాలని, యమహా షోరూం వద్ద చెత్త కుప్పలు తొలగించాలని, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పరిష్కరించాలని, శ్రీనివాసం వద్ద తొలగించిన తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకునేందుకు స్థలం చూపాలని, పెద్ద కాపు లేఔట్ కు వెళ్లేలా గరుడ వారధి వద్ద మార్గం ఏర్పాటు చేయాలని, మునిసిపల్ పార్కు వెనుక భాగంలో ఆక్రమణలు తొలగించాలని, పెళ్లి కోసం వేసిన పందిరి వ్యర్థాలు తొలగించాలని, చేపల మార్కెట్ వద్ద యూడీస్ మరమ్మతులు చేయాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీరు శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పు తొడిగిన నిందితులకు చర్యలు తప్పవు.

**కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు**



**ఇబ్రహీంపట్నం, నేటిధాత్రి:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పులు తొడిగిన నిందితులకు కఠిన చర్యలు తప్పవని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు గారు హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతుండగా ఆదివారం ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పులు తొడగడం క్షమించరాని చర్య అని, నిందితులు ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో తెలంగాణా ఉద్యమ సమయంలో రాజీవ్ గాంధి విగ్రహాన్ని ఉద్యమకారులు ధ్వంసం చేసారని, స్థానిక కాంగ్రెస్ నాయకుల సహకారంతో ఇటీవల బాగుచేయించామని, ఈ క్రమంలో ఎలాంటి చర్యలు చేపట్టడం అనైతిక చర్య అన్నారు. భారత దేశానికి వన్నె తెచ్చిన ప్రధాని రాజీవ్ గాంధీ అని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇలాంటి చర్యలను, నిందితులను ఉపేక్షించమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తికి వందనం



**మందమర్రి, నేటిధాత్రి:** మందమర్రి పోలీస్ స్టేషన్‌లో ఘనంగా మహిళా దినోత్సవం మందమర్రి, మార్చి 08, 2026: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం నాడు మహిళా శక్తిని గౌరవిస్తూ ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మహిళా పోలీసుల సేవలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు. కార్యక్రమ విశేషాలు: ఘన సన్మానం: స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్‌కు ఎస్ఐ జి. నరేష్ ఇతర సహచర సిబ్బంది శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా సన్మానించారు. మహిళా పోలీసుల ప్రాముఖ్యత: శాంతిభద్రతల పరిరక్షణలో మహిళా పోలీసులు పురుషులతో సమానంగా, అత్యంత ధైర్యసాహసాలతో విధులు నిర్వర్తిస్తున్నారని అధికారులు ఈ సందర్భంగా ప్రశంసించారు. స్ఫూర్తిదాయక ప్రసంగం: ప్రతి మహిళా ఉద్యోగి తన వృత్తిలో రాణిస్తూనే సమాజ మార్పుకు కృషి చేయాలని, మహిళా సిబ్బందికి అన్ని వేళలా అండగా ఉంటామని స్టేషన్ అధికారులు భరోసా ఇచ్చారు. పాల్గొన్న వారు: ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ జి. నరేష్ గారితో, ఏఎస్ఐ మజీద్ ఖాన్ పాటు స్టేషన్ రైటర్, కానిస్టేబుళ్లు హోమ్ గార్డ్స్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.



**చిట్యాల, నేటిధాత్రి:** టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సమగ్ర శిక్ష ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మూడు దశల పోరాటంలో భాగంగా నేడు పాఠశాల స్థాయిలో మధ్యాహ్న భోజన సమయంలో చిట్యాల కేజీబీవీ లో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేశారు. ఇందులో భాగంగా టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు పెద్దపల్లి యోగానంద చారి మాట్లాడుతూ ఉద్యోగులకు చెల్లించవలసిన 29 రోజుల సమ్మె కాలపు వేతనం వెంటనే చెల్లించాలని ,మినిమం టైమ్ స్కేలు తో ఆ పోస్ట్ కి సంబంధించిన వేతనం చెల్లించాలని ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది . అలాగే 16వ తేదీన నిర్వహించు జిల్లా మరియు డివిజన్ స్థాయి నిరసన ప్రదర్శనలు మరియు 20 తేదిన నిర్వహించు చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది. ఇందులో కేజీబీవీ ఎస్ ఓ సుమలత గారు మరియు ఉపాధ్యాయ బృందం, సమగ్ర శిక్ష ఉద్యోగులు మరియు టీఎస్ యుటిఎఫ్ సంఘ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**మహబూబాబాద్, నేటిధాత్రి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మహిళా పోలీస్ సిబ్బంది సమక్షంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ
సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంలో మహిళా పోలీస్ సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. పోలీస్ శాఖలో మహిళలు ధైర్యం, నిబద్ధతతో సేవలందిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బంది ఒకరికి ఒకరు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో ఆర్.ఐలు భాస్కర్, నాగేశ్వర్రావు, ఆర్.ఎస్.ఐ లు, పలువురు మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టు పెంపకంతో రైతులకు లాభాలు..




**జహీరాబాద్, నేటిధాత్రి:**
జహీరాబాద్ మండలం మల్చెల్మలో సోమవారం పట్టు రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వర రావు మాట్లాడుతూ, పట్టు పెంపకంతో రైతులకు అధిక లాభాలు వస్తాయని తెలిపారు. రైతులకు పట్టు పెంపకంపై అవగాహన కల్పించేందుకే ఇలాంటి సదస్సులు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు.

# మహిళలు ఏ పాత్రనైనా సామర్థ్యవంతంగా నిర్వహించగలరు



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మండలంలోని తుంకుంట గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకొని మహిళలతో సమావేశం జరిపి తదనంతరశీ ఇంటికి ఒక తులసి మరియు వివిధ రకాల పూల మొక్కలను ఇచ్చి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన..జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా మట్లాడుతూ రెండు రెక్కలూ బలంగా ఉంటేనే పక్షి ఎగరగలదు. అలాగే, మానవాళి ప్రగతి పథంలో నడవాలంటే స్త్రీలు–పురుషులు; సమాజానికి రెండు వైపులా సమానమైన శక్తిగా నిలబడాలి. సమభావన అన్నది ఇంటి నుండే ప్రారంభం కావాలి. సమాజ నిర్మాణంలో స్త్రీలు నిజమైన ఆర్కిటెక్ట్లు. తోటి వనితలను ప్రోత్సహించడం అండగా నిలవడం, వారి కాళ్లపై వారు నిలబడేందుకు సహకరించడం... ఆలోచనాపరులైన మహిళలందరి కర్తవ్యం అని అన్నారు. ఈ కారీక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు సుజాత, చంద్రకళ, స్వప్న, సుజాత, ఈశ్వరమ్మ, మమత అంజలి, చంద్రమ్మ, లక్ష్మమ్మ, పవిత్ర, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన వంటగ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ నిరసన.

**సిపిఎం పట్టణ కార్యదర్శి 10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్.**



**నర్సంపేట, నేటిధాత్రి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వంట గ్యాస్ ధరలు పెంచి మహిళలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే కానుక ఇదేనా అని సిపిఎం పట్టణ కార్యదర్శి 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ సోమవారం సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ నిన్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్యాస్ ధరలను పెంచి కేంద్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద కానుకే ఇచ్చిందని ఏద్దేవా చేశారు. మహిళల గురించి గొప్పలు చెప్పే బిజెపి ప్రభుత్వం మహిళలను వంటగదికి పరిమితం చేయడంలో మనువాద బిజెపి ముందంజలో ఉందన్నారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వంట గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలు నిరంతరాయంగా పెరుగుతున్నాయని విమర్శించారు.యుద్ధం నేపంతో వంటగ్యాస్ పై 60 రూపాయలు,వాణిజ్య సిలిండర్ పై 115 రూపాయలు పెంచారని, మరి యుద్ధాలు లేనప్పుడు అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినప్పటికీ భారతదేశంలో ధరలు ఎందుకు పెంచారని ప్రశ్నించారు. ఒకవైపు వంట చెరుకు వాడకాన్ని తగ్గించాలని వాయు కాలుష్యాన్ని నివారించాలని నీతులు చెబుతూ, మరోవైపు ఇష్టా రీతిగా ధరలు పెంచుతూ పేద ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఉపాధి లేకుండా చేసి వారు ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం మాత్రం నిరంతరం వస్తు సేవల ధరలను పెంచుతూ ఉన్న అర కోర ఆదాయాలకు సైతం కోతలు పెడుతున్నదని విమర్శించారు.రష్యా నుండి చమురు కొనుగోలు చేయడానికి అమెరికా అనుమతి దేనికని ప్రశ్నించారు.సామ్రాజ్యవాద దేశాలకు భయపడి దేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టుపెట్టడం ఏమిటని ప్రశ్నించారు.సామ్రాజ్యవాద దురహంకారంతో అమెరికా ఇజ్రాయిల్ దేశాలు కలిసి ఇరాన్ పై చేస్తున్న దాడుల వల్లే ధరలు పెరుగుతున్నాయని తెలిపారు.యుద్ధం ఇంకా కొనసాగితే భారతదేశం సైతం తీవ్ర ఆర్థిక మాంద్యానికి ఎదురవుతుందని హెచ్చరించారు. తక్షణమే ఇరాన్ పై దాడులను ఆపి శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో దీర్ఘకాల ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్, ఎండీ ఫరీదా, వజ్జంతీ విజయ, బిట్ర స్వప్న,హన్మకొండ సంజీవ , లక్క రాజు, రుద్రరపు లక్ష్మి,నాయకులు గణిపాక విలియంకెరీ, బి లక్ష్మి, యాకలక్ష్మి, ఇటిపాముల వెంకన్న, కందికొండ సంతోష్, దాసరి నరేశ్, జార్జ్ విక్టర్ నర్సింహ రాములు, పైస గణేశ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియల ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేత



**నర్సంపేట,నేటిధాత్రి:** వరంగల్ జిల్లా గీసుకొండ మండల కేంద్రానికి చెందిన తాటికొండ విమల అనే మహిళ అనారోగ్యంతో మరణించగా అంత్యక్రియల ఖర్చుల సహాయార్థం గీసుకొండ గ్రామ శ్రీమంతుడు పెగళ్లపాటి లక్ష్మీనారాయణ మానవత్వంతో స్పందించి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని నగదును మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పరకాల అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి మరో రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుమారునికి అందజేశారు.ఈకార్యక్రమంలో గీసుకొండ సోషల్ సర్వీస్ టీం ప్రతినిధులు కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి దౌడు భరత్, స్థానిక పెద్దలు చాడ సంజీవరెడ్డి, బోడకుంట్ల కుమారస్వామి,కందికొండ మొగిలి,కర్ణకంటి సత్యనారాయణ, బ్రహ్మాచారి, కోటి, బెజ్జెంకి బ్రహ్మయ్య, బిక్షపతి ఆచార్యులు, పోలీసు బాబూరావు, తాటికొండ నరేందర్, శంకర్ , వేముల నరేందర్ రెడ్డి మరియు చినగారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ వేళ పురుషుల ఆధిపత్యమేంటో




**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేళ మహిళా సాధికారతపై చర్చలు జరుగుతున్నప్పటికీ పురుష ఆధిపత్యం కొనసాగుతూనే ఉంది.

వివరాల్లోకి వెళితే క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల సింగరేణి ఠాగూర్ స్టేడియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా కౌన్సిలర్లు,ఆర్పీలు, మహిళా సంఘాల మహిళలు,పట్టణ మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు. మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించినప్పటికీ పురుషుల ఆధిపత్యం కనపడింది. పట్టణ కాంగ్రెస్ నాయకులు మహిళా దినోత్సవ వేడుకలో పాల్గొని పురుషాదిక్యాన్ని ప్రదర్శించారు. మహిళా దినోత్సవ వేడుకల్లో పురుషులే న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించడం, ప్రసంగించడం , పెత్తనం చెలాయించడం స్పష్టంగా కనబడింది.మహిళా దినోత్సవ వేడుకల రోజు కనీసం మహిళలకు స్వేచ్ఛ ఇవ్వకుండా ఈ వేడుకల్లో కూడా పురుషులు ఆధిపత్యం చలాయించడంతో పురుషాదిపత్యం ఎక్కువవుతోందని విశ్లేషకులు అంటున్నారు. మహిళా దినోత్సవ సన్మాన కార్యక్రమంలో పురుష నాయకులే ప్రధానంగా పాల్గొని ప్రసంగాలు చేయడం, ఆధిపత్యం ప్రదర్శించడం వంటి అంశాలు స్పష్టంగా కనిపించాయి.పురుషుల ఆధిపత్యం కారణంగా లింగ సమానత్వం మాటలకే పరిమితమవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇకముందైన మహిళా దినోత్సవ వేళ పురుషుల ఆధిపత్యాన్ని తగ్గించి మహిళలకే అన్ని అవకాశాలు కల్పించాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

# షోషల్ మీడియా రాష్ట్ర ఉత్తమ హాస్యనటుడుగా పల్లె రాములు

**కళాసేవకు గుర్తింపుగా పల్లె రాములుకు దక్కిన గౌరవం**



**నర్సంపేట, నేటిధాత్రి:** కళాసేవను నమ్ముకుని వివిధ కార్యక్రమాలు చేపట్టిన పల్లె రాములు అందుకు గుర్తింపుగా అరుదైన గౌరవం దక్కింది.కళారంగంలో తనకంటు ఓ ప్రత్యేగ గుర్తింపును సంపాదించుకుని, తెలంగాణ యాస బాషలతో తనదైన పద్దతిలో పల్లే బతుకులను ప్రపంచానికి చాటిచెప్పుతున్న, పల్లె రాములు తెలంగాణ రాష్ట్ర షోషల్ మీడియా ఉత్తమ హాస్యనటుడుగా ఎంపియ్యారు.ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యపరిచే విషయాలను తనదైన పద్ధతిలో వ్యంగ్యంగ వివరిస్తూ తనకంటూ ఓ ప్రత్యేకతను సంపాదించుకన్నారు పల్లే రాములు. పల్లే రాములు యూట్యూబ్ చానల్ పేరుతో తను తీస్తున్న షార్ట్ ఫిలిమ్స్ పల్లేల్లోని జీవన విదానాలు, పద్దతులను కళ్ళకు కట్టినట్టుగా చూపిస్తుంటారు..ఇది గుర్తించిన శ్రీ వివేకానంద సేవా సమితి నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో భాగంగ పల్లె రాములుకు ఈ అవార్డును ఇస్తున్నట్టు వారు తెలిపారు. ఈ సందర్బంగా పల్లే రాములు మాట్లాడుతూ ఇలాంటి సత్కారాలకు, నా పేరు ప్రతిష్టలకు కారణం తనను అభిమానిస్తున్న తెలుగు ప్రజల అభిమానమే అని అన్నారు.ఈ అవార్డుతో నాకు మరింత బాద్యత పెరిగిందని తెలిపారు. ఇందుకోసం నా వీడియోలు చూస్తున్న ప్రతీ ఒక్కరినీ సాద్యమైనంత వరకు నవ్విస్తూనే ఉంటానని అవార్డు గ్రహీత పల్లె రాములు చెప్పారు.

# సుభాష్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం



**సిరిసిల్లటౌన్, నేటిధాత్రి:** సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి ముఖ్య అతిథిగా పాల్గొని కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సుభాష్ నగర్ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ హాల్ ద్వారా సిరిసిల్ల పట్టణ ఐదవ వార్డు ప్రజలకు వివాహాలు,వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ దార్నం అరుణ లక్ష్మీనారాయణతో పాటు ఇతర వార్డు కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు మరియు ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించిన ప్రజలు తమ ప్రాంతానికి ఈ సౌకర్యం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

# హ్యాట్రిక్ టీం ఇండియా



**క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదు దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటే వేదిక....**

**బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి**

**పరకాల,నేటిధాత్రి:** టీం ఇండియా టీ20 వరల్డ్ కప్ సాధించడం దేశ ప్రజలందరికీ ఎంతో ఆనందాన్ని కలిగించే విషయమని బీజేపీ పరకాల పట్టణ కార్యదర్శి పాలకుర్తి తిరుపతి అన్నారు.భారత క్రికెట్ జట్టు ప్రపంచ కప్‌ను గెలుచుకోవడం దేశ క్రీడా చరిత్రలో మరో గొప్ప ఘట్టమని ఈ విజయంతో దేశ ప్రజలందరూ గర్వపడుతున్నారని తెలిపారు.భారత జట్టు ఆటగాళ్లు సమిష్టిగా కష్టపడి అద్భుతమైన ఆటతీరుతో ప్రపంచ కప్‌ను సాధించారని ఆయన కొనియాడారు. మ్యాచ్ మొత్తం భారత ఆటగాళ్లు చూపిన పట్టుదల, ఆత్మవిశ్వాసం అభిమానులను ఎంతో ఆకట్టుకుందని చెప్పారు.భారత జట్టు ప్రపంచ కప్‌ను సాధించడం యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.దేశంలోని యువత క్రీడలపై మరింత ఆసక్తి పెంచుకొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు.క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాకుండా దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటే వేదికగా నిలుస్తాయని ఈ సందర్భంగా టీం ఇండియా ఆటగాళ్లకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ విజయం భారత క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పాలకుర్తి తిరుపతి అన్నారు.

# యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలి



**డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్.....**

**మేడ్చల్ వారియర్స్ క్రికెట్ ట్రోఫీ పోటీలు ప్రారంభం**

**మేడ్చల్, నేటిధాత్రి:** యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించెందుకు ఇలాంటి క్రీడా పోటీలు దోహద పడుతాయని డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మేడ్చల్ డివిజన్‌లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడ్చల్ వారియర్స్ క్రికెట్ ట్రోఫీ పోటీలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి క్రికెట్ టోర్నమెంట్లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మన ప్రాంతాల్లో దాగి ఉన్న యువ ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతకు అండగా నిలవాలని నిర్వాహకుడు చీర్ల రమేష్‌ను అభినందించారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం..



**జీడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో 5కే రన్ ర్యాలీ**

**వరంగల్, నేటిధాత్రి:** ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే సందేశంతో సోమవారం జీడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో 5కే రన్ ర్యాలీ నిర్వహించారు. పోచమ్మ మైదాన్ జంక్షన్ నుంచి హనుమకొండ వెయ్యిస్థంభాల గుడి వరకు జరిగిన ఈ ర్యాలీలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లు డా. సత్య శారద, చాహత్ బాజ్ పాయ్, వరంగల్ కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా ఆరోగ్యకర జీవన విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించారు.

# పదో తరగతి విద్యార్థులకు మాతృమూర్తుల ఆశీస్సులు.

**మద్రిగడ్డలో కన్నులపండువగా వేడుక.**



**చందుర్తి, నేటిధాత్రి:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మద్రిగడ్డ)లో పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ కార్యక్రమం సోమవారం అత్యంత భావోద్వేగపూరిత వాతావరణంలో జరిగింది. 'అమ్మ ఆశీర్వచనం' పేరుతో నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమంలో విద్యార్థులు తమ తల్లుల పాదాలకు నమస్కరించి, వారి దివ్య ఆశీస్సులు తీసుకోవడం అందరినీ కదిలించింది.వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులలో మానసిక ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ కన్నతల్లులకు పాదపూజ చేసి, వారి పాదాలకు నమస్కరించారు. అనంతరం మాతృమూర్తులు తమ పిల్లల నుదుట తిలకం దిద్ది, హాల్ టికెట్లను అందజేసి, పరీక్షల్లో ఘనవిజయం సాధించాలని నిండు మనసుతో దీవించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్ మాట్లాడుతూ:"పిల్లల ఎదుగుదలలో మరియు చదువులో తల్లి పాత్ర వెలకట్టలేనిది. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా, కన్నతల్లి దీవెనలతో ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నదే మా సంకల్పం. ఈ సంప్రదాయబద్ధమైన కార్యక్రమం విద్యార్థులలో బాధ్యతను, పట్టుదలను పెంచుతుందని మేము విశ్వసిస్తున్నాము" అని పేర్కొన్నారు.కార్యక్రమ ముఖ్యాంశాలు:పాద నమస్కారం: విద్యార్థులు తమ తల్లుల పాదాలకు నమస్కరిస్తున్న సమయంలో పాఠశాల ప్రాంగణమంతా ఒక పవిత్రమైన, భావోద్వేగ పూరిత వాతావరణం నెలకొంది.హాల్ టికెట్ల పంపిణీ: అధికారుల ద్వారా కాకుండా, నేరుగా తమ అమ్మ చేతుల మీదుగా హాల్ టికెట్లు అందుకోవడం తమకు ఎంతో గర్వంగా, సంతోషంగా ఉందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.తల్లిదండ్రుల సంతృప్తి: పాఠశాల యాజమాన్యం పిల్లలలో సంస్కారంతో కూడిన విద్యను అందిస్తున్న తీరుపై తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్ తో పాటు ఉపాధ్యాయులు గంగ నర్సయ్య, వేణుగోపాల్, కనకయ్య, సావిత్రి, జ్యోతి రాణి, సరోజ, పద్మ, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనిల్ కూర్మాచలం బర్త్ డే సందర్భంగా ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ



**నర్సంపేట, నేటిధాత్రి:** ఎన్నారై బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, టిఎస్ఎఫ్డిసి మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం పుట్టిన రోజు సందర్భంగా దుగ్గొండి మండలంలోని మల్లంపల్లి కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ఏబీఎస్ఎఫ్ గర్ల్స్ కమిటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థినులకు పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు స్కేలు పంపిణీ చేశారు.విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ విద్యార్థినులు విద్యపై దృష్టిపెట్టి కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినులకు ప్రోత్సాహాన్ని కలిగిస్తాయని తెలిపారు.ఈసందర్భంగా విద్యార్థినిలు అనిల్ కూర్మాచలంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఎన్నారై అధికార ప్రతినిధి శానబోయిన రాజ్ కుమార్,బోట్ల నరేష్ లు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు రమ, విద్యార్థినిలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత ప్రధాన లక్ష్యం చైర్మన్ జాము రవి



**మేడ్చల్, నేటిధాత్రి:** పారిశుధ్య మున్సిపాలిటీ పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా పరిపాలన సాగుతుందని చైర్మన్ జాము రవి అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా 4వ రోజు మూడుచింతలపల్లి పురపాలక సంఘములోని వార్డు కార్యాలయం ఉద్దెమర్రిలో రోడ్లను శుభ్రం చేయడం, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన కార్యక్రమం కొనసాగిస్తూ, పరిశుభ్రమైన ప్రాంతాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పవన్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నరసింహులు యాదవ్, కౌన్సిలర్లు ర్యాకల నీరజ్ గౌడ్, చిన్న లచ్చ సరిత శ్రీనివాస్ గౌడ్, దోసకాయల లత, పెద్దిరెడ్డి శ్రీలత, రాజీగాళ్ల లత, గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, విష్ణు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, వెంకటరెడ్డి, నరసింహులు గౌడ్, యాదగిరి, వెంకటేష్, వివిధ పార్టీల స్థానిక నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మార్గ మహేశ్వర స్వామి వసంతోత్సవ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..



**బైరెడ్డిపల్లి, నేటిధాత్రి:** బైరెడ్డిపల్లి మండలం నెల్లిపట్ల గ్రామంలో వెలసియుండు మార్గ మహేశ్వర దేవస్థాన వసంతోత్సవ పూజా కార్యక్రమాలలో పలమనేర్ శాసనసభ్యులు అమరనాథ్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించే ఈ ఆలయ తిరునాళ్ళల్లో చివరి రోజు నిర్వహించిన పూజల్లో ఆయన తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు సాధర స్వాగతం తెలియజేయగా ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆ దేవుని ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలందరిపై ఉండాలని పంటలు బాగా పండి అందరూ ఆయురారోగ్యాలతో రాణించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమాలలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కిషోర్ గౌడ, సుబ్రహ్మణ్యం శెట్టి, సింగిల్ విండో చైర్మన్ నాగరాజు, జయప్ప, రమేష్ రెడ్డి, గోవర్ధన్ జగదీష్, విల్వనాథ్,అరుణ్, పళని, ఉపేంద్ర, తిప్పారెడ్డి, రెడ్డప్ప,దేవేంద్ర, కళ్యాణ్ మరియు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో మృతి కుటుంబాన్ని పరామర్శించిన కేటీ రామారావు....



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన. సాయిల.కిషన్ కొన్ని రోజుల క్రితం కుల వృత్తిలో భాగంగా తాటి .చెట్టు. పై.కల్లు గీస్తుండగా.ప్రమాదవశావాస్తు మరణించడం జరిగింది. ఈ రోజు జిల్లెల్ల గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు మృతి.నీ. కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం ఇచ్చి గీత కార్మికుడిగా వృత్తి నిర్వహిస్తూ వృత్తిలో భాగంగా తాటి చెట్టు పై ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని. వారి కుటుంబానికి సంపూర్ణ సానుభూతి తెలియజేశారు అలాగే కిషన్ చిత్రపటానికి నివాళులర్పించి వారి ఆత్మ శాంతి చేకూర్చాలని ఈ సందర్భంగా తెలియజేశారు మరణించిన కిషన్ పిల్లలకు. సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు కిషన్ ఇద్దరి పిల్లలకు ఒక్క ఒక్కరికి.లక్ష రూపాయల చొప్పున ఫిక్స్ డిపాజిట్.చేయిస్తానని హామీ ఇచ్చి. బి ఆర్ ఎస్ ప్రభుత్వం రాగానే కుటుంబ వారికి ఉద్యోగం ఇప్పించే విధంగా కృషి చేస్తానని మృతుని.భార్యకు కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు ఇట్టి కార్యక్రమంలో. బి. ఆర్. ఎస్ .పార్టీ. నాయకులు. మాజీ సర్పంచ్ .మాట్లమధు. దుబ్బాక .రమేష్.శ్యాగా. దేవేందర్.సిలివేరి.చిరంజీవి. నాయకులు కార్యకర్తలు మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పల్లె ప్రకృతి వనంలో శుభ్రత పరిశుభ్రత



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన. ప్రణాళికలో భాగంగా మండే పల్లి గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలో. గ్రామపంచాయతీ మరియు ప్రభుత్వ అధికారుల తో ప్రజల అందరితో మమేకమై కలిసి ప్రకృతి వనంలో పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామంలోని ప్రజలు ఏమైనా అవసరాలు ఉన్నచో సమస్యలు వచ్చినచో ప్రజా పాలన. ప్రణాళికలో భాగంగా 99 రోజు ల. యాక్షన్ ప్లాన్ ఉంటుందని. ప్రజలు ఏమైనా అవసరాలు సమస్యలు ఉన్నచో తమ దృష్టికి గాని అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలు పరిష్కరించ.వలసిందిగా ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండపల్లి గ్రామ సర్పంచ్ గాధగోని సాగర్. తంగళ్ళపల్లి ఎంపీడీవో లక్ష్మీనారాయణ. కార్యదర్శి ముందశీప్రశాంత్. ఫీల్డ్ అసిస్టెంట్ దేవయ్య. గ్రామపంచాయతీ పాలకవర్గం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ కేసులను నిర్వీర్యం చేస్తున్న అధికారులు

## ఎమ్మార్పీఎస్ ఎస్సీ ఎస్టీ జిల్లా కమిటీ సభ్యుడు అంబాల చంద్రమౌళి మాదిగ



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం ఎక్స్ రోడ్ రేగుల గూడెం గ్రామానికి చెందిన కలువల బాలాజీ కుటుంబంపై జరిగిన దాడి జరిగిన అనంతరం దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు రిజిస్టర్ కావడం జరిగింది కానీ సంవత్సరం కాలం నుండి నేటి వరకు నిందితులను అరెస్టు చేయలేకపోయారు దానికిగాను జిల్లా కేంద్రంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ ని అంబాల చంద్రమౌళి మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎస్సీ ఎస్టి అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో బాధితులతో కలిసి అడిషనల్ ఎస్పీ కి బాలాజీ కుటుంబం పై జరిగిన ఘటన గురించి పూర్తి వివరణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నోముల శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు గాజుల బిక్షపతి మాదిగ ఎం ఎస్ పి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ దోర్నాల రాజేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంతడుపుల సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వేమునూరు జక్కన్న మాదిగ సీనియర్ నాయకులు నమూళ్ళ సంపత్ మాదిగ మంద తిరుపతి మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు చిరుపంగ చంటి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ ఎమ్మార్పీఎస తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ అభివృద్ధికి పారిశుద్ధ్యం ముఖ్యము ఎమ్మెల్యే జీఎస్సార్.



**భూపాలపల్లి, నేటిధాత్రి:** సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 20వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎమ్మెల్యే వార్డులో పారిశుద్ధ్య పనులను పరిశీలించి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు బట్టు కరుణాకర్ మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి వార్డులో శుభ్రత పనులను చేపట్టి ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పట్టణాల అభివృద్ధికి పారిశుద్ధ్యం అత్యంత ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని సూచించారు. పట్టణంలోని ప్రతి వార్డులో మున్సిపల్ అధికారులు సిబ్బంది సమన్వయంతో పారిశుద్ధ్య పనులను వేగవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా శుభ్రమైన వాతావరణం అవసరమని, మురుగు కాలువలు, చెత్త నిల్వలు లేకుండా పట్టణాన్ని శుభ్రంగా ఉంచడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది క్రమం తప్పకుండా శుభ్రత పనులు చేపట్టాలని, ప్రజలు కూడా చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ అందించే సదుపాయాలను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు శ్రమతో పనిచేస్తూ వార్డులో చెత్తను తొలగించడం, కాలువలను శుభ్రపరచడం వంటి పనులు నిర్వహించారు. ఎమ్మెల్యే మరియు ఇతర ప్రజాప్రతినిధులు మున్సిపల్ కార్మికులను అభినందించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణంలో పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన పెరిగి, శుభ్రమైన భూపాలపల్లి నిర్మాణానికి దోహదపడుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ పట్టణ అధ్యక్షుడు దేవాన్ మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాసు వార్డు కౌన్సిలర్స్ రాజు నాయక్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఉమ్మడి వరంగల్ జిల్లా రూపురేఖలు మార్చే అతిపెద్ద ప్రాజెక్ట్(యు జి డి) ఎమ్మెల్యే నాయిని..

- రూ.5257 కోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి పరిపాలన అనుమతి..
- ప్రతిపక్ష నేతలు అభివృద్ధి పై చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్..
- బాణసంచా పేల్చి సంబరాలు చేసిన కాంగ్రెస్ నేతలు..
- రెండేళ్లలోనే భారీ అభివృద్ధి పనులు పూర్తి చేశాం..




**హన్మకొండ, నేటిధాత్రి:** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు , వరంగల్ మేయర్ గుండు సుధారాణి ,డిసిసి అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని అన్నారు. ఇది ఒక్కరి కృషి కాదు, ప్రజల ఆశీస్సులు మరియు ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి ఫలితమని తెలిపారు. గతంలో ఎంతోమంది నాయకులు రాజకీయ స్వలాభాల కోసం మాత్రమే పనిచేశారని, కానీ అభివృద్ధి విషయంలో మాత్రం ప్రజలను నిరాశపరిచారని విమర్శించారు. వరంగల్ నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని గత పాలకులు




ఎన్నోసార్లు చెప్పినా ఆచరణలోకి తీసుకురాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని చెప్పారు. వరంగల్ త్రినగరికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, మామునూరు విమానాశ్రయం ఏర్పాటు, నగర మాస్టర్ ప్లాన్ అమలు వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.5257.20 కోట్ల నిధులను కేటాయిస్తూ జీఓ నెంబర్ 322 ద్వారా పరిపాలన పరమైన అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ఇప్పటికే సిద్ధమైందని, క్షేత్ర స్థాయిలో ప్రముఖ సంస్థ ద్వారా పూర్తి ప్రణాళికతో తయారు చేయించినట్లు వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇది అతిపెద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం రెండేళ్లలోనే అనేక కీలక అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు వేగంగా భూసేకరణ చేపట్టి రూ.309 కోట్లకు పైగా నిధులు కేటాయించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో ప్రతిపక్ష పార్టీలు అనవసర విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. "ఊర్లో పెళ్లికి కుక్కల అరుపులు అన్నట్లు" వారి వ్యాఖ్యలు ప్రజల్లో ప్రాధాన్యం పొందవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ప్రారంభిస్తే వాటిని చూసి ఇతర పార్టీలు పాలాభిషేకాలు చేసుకోవడం విచిత్రంగా ఉందని వ్యాఖ్యానించారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులు మంజూరు చేసి భూములను సేకరించి ఫ్యాక్టరీ నిర్మాణానికి కేటాయించినట్లు గుర్తుచేశారు. రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న అనేక హామీలను గత పదేళ్లుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఎందుకు అమలు చేయలేకపోయాయో చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ మొద్దు నిద్రలో ఉండి ఇతరులు చేసిన పనులను తామే చేసినట్టు చెప్పుకుంటుందని విమర్శించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అనేక చట్టాలకు ముందుండి మద్దతు ఇచ్చిన ఘనత కూడా అప్పటి పాలకులదేనని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టును ఇచ్చిన మాట ప్రకారం నిర్ణీత కాలపట్టికతో అమలు చేసి పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాను ఆరు జిల్లాలుగా విభజించడం వల్ల అభివృద్ధి కొంత వెనుకబడిందని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీల నాయకులు చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. గత పదేళ్లలో వారు తెచ్చిన నిధులు ఎన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో తెచ్చిన నిధులు ఎన్ని అన్నది ప్రజల ముందు చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో ఏ టెండర్ ప్రక్రియలోనూ అవకతవకలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కమిషన్ల కోసం పనులను ఆలస్యం చేసే పరిస్థితి తమ పాలనలో లేదని స్పష్టం చేశారు. ప్రజలు ఓటు వేసి గెలిపించినందుకు వారికి జవాబుదారీతనంతో పనిచేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వాలు జీఓలను పాంప్లెట్ల మాదిరిగా జారీ చేశాయని, కానీ తమ ప్రభుత్వం జారీ చేసిన ప్రతి జీఓ అమలు అయ్యేలా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నారు. జిల్లా ప్రజల ఆశీస్సులతో కేవలం రెండేళ్లలోనే ఇంత అభివృద్ధి సాధ్యమైందని పేర్కొంటూ రాష్ట్ర ముఖ్యమంత్రికి మరియు మంత్రులకు జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు అందరూ హనుమకొండ జిల్లా కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

# బిఆర్ఎస్. పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మోడల్ స్కూల్లోప్యాడ్లు పెన్నులు పంపిణీ



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తగలపల్లి మండలం టెక్స్టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీలోని మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా. ఇద్దరమ్మ.కాలనీ ఉపసర్పంచ్ అల్వాల.సాయిరాం మరియు బి ఆర్ ఎస్.పార్టీ నాయకులు ఆధ్వర్యంలో. తంగళ్ళపల్లి మండలం. టెక్స్టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీలోని మోడల్ స్కూల్లో 10.వ తరగతి చదువుతున్న 91 మంది విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు. అందజేయడం జరిగిందని తెలియజేస్తూ. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా. 10.వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గిఫ్ట్. ఏ .స్మైల్. లో. భాగంగా. బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చిరు.కానుకగా తన వంతుగా. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ తన నియోజకవర్గంలో పరీక్ష ప్యాడ్లుపెన్నులు అందించడం జరుగుతుందని. గత పది రోజులుగా ఈ కార్యక్రమం జరుగుతుందని. అందులో భాగంగా ఈరోజు టెక్స్టైల్ పార్క్ మోడల్ స్కూల్ లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ప్యాడ్స్ పెన్నులు అందించడం జరిగిందని. అలాగే కేటి రామారావు తన సిరిసిల్ల నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి.విద్యార్థులందరికీ. పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఉత్తమ ఫలితాలు సాధించాలని. ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా చదువులో మంచి ఫలితాలు సాధించాలని మనో ధైర్యంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ విద్యార్థులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులు అందరూ ఉపాధ్యాయులు కేటీ రామారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో టెక్స్టైల్ పార్క్ మాజీ ఉపసర్పంచ్.అల్వాల. సాయిరాం. మాజీ సర్పంచ్ వేముల శ్రీమతి. కల్వకుంట్ల నాగేశ్వరరావు. వేముల కిషన్. మామిడాలశ్రీనివాస్. వేముల వెంకటేశం.మెరుగు శేఖర్. మెరుగు తిరుపతి. సదానందం.గడ్డం కిరణ్. కుచనసాయి. వేముల రవి తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్



## బహుమతులు అందజేసిన ఎస్ఐ పవన్ కుమార్

**పరకాల, నేటిధాత్రి:** పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ నిర్వహించిన పదవ తరగతి టాలెంట్ టెస్ట్ విజేతలకు ఎస్ఐ పవన్ కుమార్ కళాశాల చైర్మన్ సిరికొండ శ్రీనివాస్ లు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి సిరివెన్నెల,రెండవ బహుమతి ఎస్ఆర్ స్కూల్ ఉతమ్ శెట్టి,ప్రభుత్వ పాఠశాల నుండి మొదటి బహుమతి అక్షయలు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్బంగా అతిధులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి వారి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని అలాగే విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. మార్చి పద్నాలుగు నుండి జరగబోయే పదవ తరగతి ఫైనల్ ఎగ్జామ్ లో ఎలాంటి భయం లేకుండా మంచిగా రాసి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్,పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్,జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్,ప్రభుత్వ గర్ల్స్ స్కూల్ ఇన్చార్జి కల్పన,పద్మ, ధనలక్ష్మి,విద్యార్థులు పాల్గొన్నారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యత పెంపొందించుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నేటిధాత్రి:** నేటి పోటీ ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యత పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని ఐ టి ఐ ప్రాంగణంలోని ఎ టి సి కేంద్రంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్లా రమ్య,ఐ టి ఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ లతో కలిసి ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి విద్యలో శిక్షణ అందించి ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,ఇందులో భాగంగా జిల్లాలోని మంచిర్యాల, నస్పూర్,మందమర్రి,జన్నారం ప్రాంతాలలో ఎ టి సి కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. వృత్తి విద్యలో నైపుణ్యత గల వారికి రాష్ట్రంలో,దేశంలోనే కాకుండా విదేశాలలో సైతం ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం జాబ్ మేళాలు నిర్వహించి అర్హత గల వారికి ఉద్యోగాలు అందించడం జరుగుతుందని, వృత్తి విద్య కోర్సులు నేర్చుకునే వారు సర్టిఫికెట్ కోసం కాకుండా నైపుణ్యత కోసం 100 శాతం హాజరు అవ్వాలని తెలిపారు. ప్రజా ప్రయోజనం కోసం ఉత్పత్తి ఉత్పాదకత సరిపడా అందించేందుకు జాబ్ మార్కెట్ లో ఎక్కువ డిమాండ్ ఉన్న కోర్సులను అందించడం జరుగుతుందని,నిరుద్యోగ యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

**వృత్తి విద్య శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉపాధి అవకాశాలు.... ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**



మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఎ టి సి కేంద్రాలలో టాటా సంస్థ వారు ఆర్థిక సహాయాన్ని అందించి విద్యార్థులకు అవసరమైన యంత్రాలు,పరికరాలను సమకూర్చడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు విద్యతో పాటు వృత్తి నైపుణ్యత కలిగి ఉండాలని,షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా తక్కువ సమయంలో నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వృత్తి విద్య శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉపాధి అవకాశాలతో పాటు ఆసక్తి,అర్హత ఉన్నవారికి బ్యాంకు రుణాలు అందించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకుహాతోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం 600 మంది అభ్యర్థులు వృత్తి విద్య నేర్చుకుంటున్నారని,వీరిలో 80 మంది విద్యార్థినుల కొరకు మూత్రశాలలు,ఇతర సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని,భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నూతన భవనం నిర్మించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లా కలెక్టర్ చొరవతో హాజీపూర్ మండలం రాపల్లి ప్రాంతంలో 6 కోట్ల రూపాయల వ్యయంతో అన్ స్కిల్డ్,సెమీ స్కిల్డ్ అభ్యర్థుల కొరకు కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని,ఇందులో 100 మంది అభ్యర్థులకు వసతి కల్పించి 3 నెలల కోర్సు అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల ప్రాంతంలో ఐ.టి. పార్క్ మంజూరు అయిందని,పనులు వేగవంతం చేసి స్థానిక నిరుద్యోగ యువతకే కాకుండా బయటి ప్రాంతాల నుండి వచ్చే వారికి సైతం ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుండి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వరకు అభివృద్ధి చెందామని, ఆధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ, మార్పులకు అనుగుణంగా మనల్ని మనం నవీకరించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ స్వయంకృషితో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం



పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**



# ఆరోగ్య ధాత్రి

## ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.

ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకునా నిర్ధిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్ధాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..



**ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జి..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్**

## వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్ధాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్ధ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్ధ్యాన్ని కూడా పెంచుతుంది.

కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.

ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్ధాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కవట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్ధాలకు దూరంగా ఉండాలి.

## అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.



## వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు
బరువు నియంత్రణ
బీపీ నియంత్రణ
అదుపులో మధుమేహం
కొలెస్ట్రాల్ బ్యాలెన్స్
రక్త సరఫరా మెరుగుదల
వాపు ప్రక్రియకు చెక్
ఒత్తిడి మటుమాయం
నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల

# తినరో భాగ్యము.. తర్బూజ!

ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.


అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

### వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

### పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం.



ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్-ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

### అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**

**విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**

**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**

**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**

**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**

**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**

**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

## ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్ధితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

## ఫోలేట్.. తీసుకుంటున్నారా?


ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్ధాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, బొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్ధాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

# తరాలు తిన్నా తరగని సంపాదనలో తహసీల్దార్లు? ఎపిసోడ్-1




# చట్టాలకు తూట్లు..

# తహసీల్దార్ల సంపాదన కోట్లు!?

## తహసీల్దార్ల అవినీతి బాగోతాలపై మీ "నేటిధాత్రి"లో వరుస కథనాలు!

## ఫామ్ ల్యాండ్ రిజిస్ట్రేషన్‌లలో ఆ తహసీల్దార్ అవినీతి కిరణాలు?

## ఎపిసోడ్-2

## ఫామ్ ల్యాండ్ పేరిట అక్రమ రిజిస్ట్రేషన్లు?

- విచ్చలవిడిగా నిబంధనలు పాతర పెడుతున్నారు?
- రెవెన్యూ వ్యవస్థను కొందరు తహసీల్దార్లు భ్రష్టు పట్టిస్తున్నారు?
- ప్రభుత్వ ఆదేశాలు, రెవెన్యూ చట్టాలను తుంగలో తొక్కుతున్నారు?
- 20 గుంటలు ఉంటే తప్ప ఫామ్ ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయొద్దు?
- గుంట,రెండు గుంటలకు కూడా కొందరు తహసీల్దార్లు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు?

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

- ఓ వైపు ప్రభుత్వం ప్రజలను చైతన్యం చేస్తుంటే, తహసీల్దార్లు తప్పుడు రిజిస్ట్రేషన్లు చేస్తూనే వున్నారు?
- పంచాయతీ రాజ్ 2018 చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు?
- హైడ్రా కమిషనర్ ఆదేశాలను అసలే లెక్క చేయడం లేదు?
- గుంట, రెండు గుంటలకు కూడా రైతు భరోసా, రైతు భీమా వస్తుందని రియల్ వ్యాపారాలు ప్రచారం చేస్తున్నారు?

హైదరాబాద్, నేటిధాత్రి:

కాణి లేనిదే కలం ముట్టని రెవిన్యూ యంత్రాంగం. లంచం లేనిదే సంతకం పెట్టడం లేదు. అక్రమార్కుల కోసం అవినీతి సంతకాలు చేస్తుంటారు? చట్టాలకు పెన్నుతో తూట్లు పొడుస్తున్నారు. ఇంకుతో ఇష్టారాజ్యం సాగిస్తున్నారు. చేతిలో పవన్ వుందని కదా! అని పనికి మాలిన పనులు చేస్తున్నారు. కాసుల వర్షం కురిపించుకుంటున్నారు. అక్రమ సంపాదన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. అటు జీతాలు, ఇటు లంచాలతో కొంత మంది తహిల్దార్‌లు అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తూ ఇష్టారాజ్యంగా అడ్డూ అదుపులేని అక్రమ సంపాదనలకు తెగబడుతున్నారు. అక్రమ సంపాదనే లక్ష్యంగా కొలువులు చేస్తున్నారు. నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. ప్రజలనే మోసం చేస్తున్నారు. వ్యవస్ధను నిండా ముంచేస్తున్నారు. రైతుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. రియల్ వ్యాపారుల కోసం తమ ఉద్యోగాలు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. బీద బిక్కిని బాధలు పెడుతున్నారు. రియల్ వ్యాపారుల కొమ్ము కాస్తున్నారు. భూములను రక్షించాల్సిన తహిల్ధార్‌లే దగ్గరుండి చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. చట్టాన్ని కఠినంగా అమలు చేయాల్సిన వాళ్లే చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారు. సమాజమంతా ఛీ అంటున్నా తుడుచుకుపోతున్నారు. పేదల కన్నీళ్లు తాగుతున్నారు. ఓ వైపు లక్షలకు లక్షల జీతాలు తీసుకుంటున్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత పెరిగిన జీవితాలతో వచ్చిన వెలుగులు చాలవనుకున్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణితో ఇక ఈ ధరణి అంతా మాదే అన్నట్లు అక్రమ రిజిస్ట్రేషన్లకు తెగబడ్డారు. దశాబ్ధ కాలంగా సంపాదించిన సొమ్ము చాలదన్నట్లు, నిత్య సంతర్పణలు లేకుండా బతకలేకపోతున్నారు. లక్షల్లో జీతాలు, నిత్యం లక్షల్లో లంచాలతో ఏటా కోట్లు సంపాదించుకుంటున్నారు. కోట్లాది రూపాయలు కూడబెట్టుకుంటున్నారు. రెవిన్యూ వ్యవస్థలో ఉద్యోగంతో కాసుల పంట పండించుకుంటున్నారు. తిండి గింజలు కూడా పండని భూములతో సతమతమౌతున్న రైతులనుంచి లంచాల రూపంలో లక్షలు తీసుకుంటున్నారు. పేద ప్రజలను వేదించుకు, పీడించుకుతింటున్నారు. మరో వైపు రియల్ వ్యాపారులకు సహకరిస్తూ, ప్రభుత్వ స్ఫూర్తి, చట్టాలను గంగలో కలుపుతున్నారు. ఓ వైపు ప్రభుత్వం తెచ్చిన రెవిన్యూ చట్టాలున బుట్ట దాఖలు చేస్తున్నారు. పంచాయితీ రాజ్ 2018 చట్టాన్ని పక్కన పెట్టేస్తున్నారు. కొత్తగా రేవంత్ సర్కారు వచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన హైడ్రాకు తహిసిల్ధార్‌లు భయపడడం లేదు. గత రెండేళ్ల కాలంగా హైడ్రా కమీషనర్ రంగనాధ్ ప్రజలు చైతన్యం చేస్తూనే వున్నారు. ఫామ్ లాండ్ పేరిట రియల్ వ్యాపారులు సాగిస్తున్న అక్రమ భూ దందాలను నమ్మకండి అని పదే పదే రెండేళ్లుగా చెబుతూనే వున్నారు. కాని ఆ మాటలు ప్రజలు వినడం లేదా? వినిపించుకోవడం లేదా? రియల్ వ్యాపారులు చెబుతున్న మాటలే నమ్ముతున్నారా? ఇప్పటికే ఎంతో మంది ఇలా ఫామ్ లాండ్స్ కొనుగోలు చేసి ఆగమైన సంఘటనలు అనేకం వున్నాయి. ఎంతో మంది తమ గోడును నిత్యం మీడియాతో పంచుకుంటూనే వున్నారు. హైడ్రా కమీషనర్ దాదాపు నిత్యం పదే పదే ప్రజలను చైతన్యం చేస్తూనే వున్నారు. అదే దారిలో నడవాల్సిన రెవిన్యూ ఉద్యోగులు, ముఖ్యంగా తహసిల్ధార్లు, ఆర్డీవోల అక్రమాలకు తెగబడుతున్నారు. హైడ్రా కమీషనర్ మాటలు కూడా పెడ చెవిన పెడుతున్నారు. ఫామ్ లాండ్ వ్యాపారం అంటే సుమారు 20 గుంటల భూమి వుండాలి. అంటే అర ఎకరం వుంటే తప్ప పామ్ లాండ్‌గా రిజిస్ట్రేషన్ చేయకూడదు. అది చట్టం చెబుతున్న మాట. పదే పదే హైడ్రా కమీషనర్ కూడా మొత్తుకుంటున్న మాట. కాని ఆయన మాటలు కూడా ఎవరూ ఎందుకు వినడం లేదనేది ఇప్పటికీ అర్ధం కాకుండాపోతోంది. పైగా భూములకు రక్షణగా వుండాల్సిన రెవిన్యూ వ్యవస్ధ అవినీతి కూపంలో కూరుకుపోయింది. అవినీతి సొమ్ము తినకుండా రోజు గడపలేకపోతోంది. అయితే అందరూ కాదు. కొని అధిక శాతం ఉద్యోగులు లంచాలు లేకుండా కొలువు చేయడం లేదు. దాంతో విచ్చలవిడిగా నిబంధనలను పాతర పెడుతున్నారు. ఎక్కువ శాతం తహిసిల్ధార్‌ల మూలంగానే ఈ వ్యవస్ధ భ్రష్టుపట్టిపోతోంది. 20 గుంటలు వుంటే తేప్ప రిజిస్ట్రేషన్‌కు అవకాశం చట్టాన్ని తహసిల్ధార్‌లు ఉల్లంఘించడం నేరం కాదా? ఈ దుర్మార్గం పై స్ధాయి అదికారులకు కనిపించడం లేదా? అనేక సమస్యలు నిత్యం పత్రికల్లో వస్తూనే వున్నాయి. అయినా పై స్ధాయి అధికారులు కల్లు మూసుకుంటున్నారా? రెండు గుంటలు, ఐదు గుంటలు ఎలా ఫామ్ లాండ్‌గా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు? చట్టం ఎలా ఒప్పుకుంటుందనుకుంటున్నారు? పైగా ఇలా ఐదు గుంటల భూమికి కూడా రైతు భరోసా వస్తుందని, రైతు భీమాకు అర్హులౌతారని రియల్ వ్యాపారులు మోసం చేస్నున్న సంగతి తహసిల్ధార్‌లకు కనిపించడం లేదా? ఏ ధైర్యంతో రియల్ వ్యాపారులు అలా బ్రోచర్లు ముద్రిస్తున్నారు. వాటిని ఎలా ప్రజలకు పంచుతున్నారు. రెవిన్యూ చట్టాలు ఎంత కఠిన తరంగా వుంటాయో తెలియకుండానే రియల్ వ్యాపారాలు చేస్తున్నారా? తహసిల్ధార్‌లే తమకు అండగా వుండగా చట్టమేమి చేస్తుందని రియల్ వ్యాపారులు రెచ్చిపోతున్నారా? ఐదు గుంటలకు రైతు భరోసా అమలు చేస్తారని ప్రచారం చేస్తుంటే తహసిల్ధార్‌లు అడ్డుకోవాల్సిన అసవరం లేదా? ప్రజలను చైతన్యం చేసే బాధ్యత రెవిన్యూ అధికారులది కాదా? ఇలా సాగిస్తున్న రియల్ వ్యాపారం మూలంగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. దీని వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ఆవ గింజంత వుంటోంది. అలా అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్న తహసిల్ధార్లకు గుమ్మడి కాయంత ముడుతోంది. అంటే పిసరంత ఆదాయం ప్రభుత్వానికి సమకూరుతుంటే తహసిల్ధార్‌ల జేబుల్లోకి లక్షలకు లక్షలకు లక్షలు పోతున్నాయి. ఇదంతా బహిరంగ రహస్యమే అనంత సులువుగా లంచాలు తీసుకుంటున్నారు. కోట్లకు పడగలెత్తుతున్నారు. పైగా తమను ఏబిసి అధికారులు కూడా పట్టుకోకుండా రకరకాల రూపాల్లో లంచాలు తీసుకుంటున్నారు. శత కోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయలన్నట్లు, కొత్త కొత్త దారులు వెతుక్కొని మరీ లంచాలు తీసుకుంటున్నారు. ఇక్కడ ఒక విషయం చెప్పుకుంటే వ్యవస్ధ ఎంత దిజజారిపోయిందో కూడా తెలుసుకోవచ్చు. ఒక తహసిల్ధార్‌పై కొంత కాలంగా అనేక పిర్యాధులు ఏసిబికి అందాయి? అలా అందుతున్న పిర్యాధులతో ఏసిబి అదికారులు ఆ తహసిల్ధార్‌ను పట్టుకోవడానికి ఎన్నిసార్లు ప్రయత్నం చేసినా చిక్కిన దాఖలాలు లేవు. ఏదో రకంగా ఆ తహసిల్ధార్ తన అతి తెలివితో తప్పించుకుంటూ వచ్చారు. ఆఖరుకు ఏసిబి అధికారులు ఆ తహసిల్ధార్ ఇంటి మీద దాడులు చేస్తారన్న సమచారాన్ని కూడా తెలుసుకొని, నాలుగు కోట్ల రూపాయల విలువైన డబ్బు, నగలతో కూడిన సూట్‌కేసును రోడ్డు మీద విసిరేశాడంటే? వారి అతి తెలివి తేటలు ఎలా వున్నాయో అర్ధం చేసుకోవచ్చు. రోడ్డు మీద నాలుగు కోట్ల రూపాయలను క్షణం ఆలోచించకుండా విసిరిపడేసేందుకు సిద్దమయ్యాడంటే, అతని సంపాదన బైట ఎంత వుంటుందో అంచనా వేసుకోవచ్చు. అలా విచ్చలవిడిగా కొంత మంది తహసిల్ధార్‌లు సంపాదిస్తున్నారు. అయితే ఏసిబి అధికారుల్లో కూడా కొంత మంది అక్రమ తహసిల్ధార్‌లకు కూడా ముందస్తు సమాచారం అందిస్తున్నారన్న సంగతి కూడా తేలిపోతోంది. వ్యవస్ధలు ఇలా అక్రమంగా కుమ్మక్కైతే అవినీతి ఎలా అంతమౌతుంది? లంచాలు లేని వ్యవస్ధ నెలా నిర్మాణమౌతుంది? ఇలా అవినీతి సొమ్ముకు అలవాటు పడిన తహసిల్దార్‌లు తెలంగాణలో అనేక మంది వున్నారు. వారి బండారం నేటిధాత్రి వరుస కథనాలతో బైట పెట్టనుంది. ఎందుకంటే తరాలు తిన్నా తరగనంత సంపాదన కోసం ఓ వైపు పేదల రక్తం తాగుతున్నారు. మరో వైపు చట్టాలను అమలు చేయాల్సిన కర్తవ్యం గాలికి వదిలేస్తున్నారు. తమ బాధ్యతలను విస్మరించి అక్రమ రియల్ వ్యాపారులకు అండగా నిలుస్తున్నారు. వారి అక్రమ వ్యాపారాలకు కొమ్ము కాస్తున్నారు. వారి నుంచి లక్షల రూపాయలు దండుకొని ప్రభుత్వాన్ని నిండా ముంచేస్తున్నారు. సహజంగా జరగాల్సిన రిజిస్ట్రేషన్ల కాకుండా అడ్డదారిలో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకుంటూ కోట్లు సంపాదిస్తున్నారు. చట్టాలకు తూట్లు పొడుస్తున్నారు. ప్రభుత్వాదేశాలను కూడా బేకాతరు చేస్తున్నారు. గుంట కొనుగోలు చేయాలనుకునే వారితో మరో ఐదుగురిని కలిపి ఐదు గుంటలు రిజిస్ట్రేషన్‌లు చేస్తున్నారు. పాస్ బుక్కులను కూడ జారీ చేస్తూ రియల్ వ్యాపారులకు సహకరిస్తున్నారు. రియల్ వ్యాపారులు చెప్పే అబద్దాలను నిజమని నమ్మేలా తహసిల్ధార్‌లు రిజిస్ట్రేషన్లు చేస్తూ చట్టాన్ని అపహాస్యం చేస్తున్నారు. తమకు సంపాదనే ధ్యేయమని నిరూపిస్తున్నారు. అమయక ప్రజలను నిండా ముంచుతున్నారు. అలాంటి వారిపై వరుస కథనాలు రేపటి నుంచి మీ నేటిధాత్రిలో....

- రియల్ వ్యాపారుల కొమ్ము కాసున్నారు?
- ప్రభుత్వ ఆదాయనికి గండి కొడుతున్నారు.
- చట్టాలను యదేచ్చగా ఉల్లంగిస్తున్నారు?
- ప్రజలను మోసం చేస్తున్న రియల్ వ్యాపారుల కొమ్ము కాస్తున్నారు?
- తహసీల్దార్ల అండ చూసుకొని రియల్ వ్యాపారులు రెచ్చిపోతున్నారు?
- భూములకు రక్షణగా నిలవాల్సిన తహసీల్దార్లే రియల్ వ్యాపారులతో చేతులు కలుపుతున్నారు?
- అమాయక ప్రజలకు ఫామ్ ల్యాండ్ పేరుతో భూములు అంట గడుతున్నారు?
- ఈ అక్రమ ప్రచారాలు తెలిసినా తహసీల్దార్లు నిమ్మకు నీరెత్తినట్లు వుంటున్నారు?
- ఇలాంటి రియల్ వ్యాపారాల మీద చర్యలు తీసుకోవాల్సిన తహసీల్దార్లే చోద్యం చూస్తున్నారు?
- తహసీల్దార్ల కనుసన్నల్లోనే రియల్ వ్యాపారులు రెచ్చిపోతున్నారు?
- ఇలాంటి ఫామ్ ల్యాండ్స్ కొనుగోలు చేయొద్దని హైడ్రా కమిషనర్ రంగనాధ్ చెబుతూనే వున్నారు?
- తహసీల్దార్లు చేయాల్సింది చేస్తూనే వున్నారు?
- ఇలాంటి రిజిస్ట్రేషన్ల వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పిసరంతా?
- తహసీల్దార్ల జేబుల్లోకి వెళ్ళేది గుమ్మడికాయంత?
- అక్రమ రిజిస్ట్రేషన్లతో తహసీల్దార్లు కొందరు కోట్లు సంపాదించుకుంటున్నారు?
- ఏసీబీ అధికారులకు దొరకకుండా కొత్త కొత్త ఉపాయాలతో లంచాలు తీసుకుంటున్నారు?
- శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలు రచిస్తున్నారు?
- ఏసీబీ అధికారులు దాడి ముందే కనిపెడుతున్నారు?
- డబ్బులున్న సూట్ కేసులే రోడ్ల మీదకు విసిరేస్తున్నారు?
- ఎంత తరగని అక్రమ సంపాదన వుంటే అలా సొమ్ము విసిరేయగలరు?

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999